DATE: 19-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 18

పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం 19 ఏప్రిల్, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తానని అన్నానా అనవసరంగా మంత్రులు నోరు పారేసుకుంటారా

5లో



బలంగా టీఆర్ఎస్ వ్యతిరేక గాలి రాహుల్ సభకోసం కార్యకర్తలను సన్నద్ధం

5లో



## ఆర్మీ కొత్తచీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే

రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ,ఏప్రిల్18: భారత ఆర్మీకి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ పాండే నియామకం అయ్యారు. ఇందుకు సంబంధించి రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఒక అధికారిక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ ఎంఎం నవరణె స్థానంలో పాండే బాధ్యతలు చేపట్టన్నున్నారు. బిపిన్ రావత్ మరణంతో ఖాళీ అయిన సీడీఎస్ పోస్ట్‌ను ప్రస్తుత ఆర్మీ చీఫ్ నవరణెతో భర్తీ చేస్తారనే ప్రచారం నడిచింది. అయితే నవరణె ఏప్రిల్ చివరినాటికి రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో ఆర్మీ కొత్త చీఫ్‌గా.. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ఉన్న మనోజ్ పాండే నియామకం ఖరారు అయ్యింది. ఆర్మీ చీఫ్‌గా నియమితులు కాబోతున్న మొదటి ఇంజనీర్ మనోజ్ పాండేనే కావడం విశేషం. అంతకు ముందు మనోజ్ పాండే.. ఈశాన్య రాష్ట్రాల సరిహద్దు దేశాల కమాండింగ్ సెక్షన్‌లో విధులు నిర్వహించారు. సుమారు 39 ఏళ్ల ఆర్మీ అనుభవం ఉన్న మనోజ్ పాండే.. ఏప్రిల్ 30న బాధ్యతలు స్వీకరించనున్నారు.

## లఖింపూర్ ఖేరీ ఘటనలో ఆశిష్ బెయిల్ రద్దు

- సుప్రీంకోర్టు సంచలన ఉత్తర్వులు జారీ
- బెయిల్ ఉత్తర్వులు రద్దు చేసిన అలహాబాద్ హైకోర్టు
- బెయిల్ ఇవ్వడంపై ధర్మాసనం అభ్యంతరం



న్యూఢిల్లీ,ఏప్రిల్18: లఖింపూర్ ఖేరీ హింసాకాండ కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. హింసాకాండ నిందితుడు కేంద్రమంత్రి తనయుడు ఆశిష్ మిశ్రా బెయిల్‌ను రద్దు చేసిన సుప్రీంకోర్టు... వారంలోగా లొంగిపోవాలని ఆదేశించింది. సోమవారం విచారణ సందర్భంగా ఆశిష్ మిశ్రాకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కోర్టు పక్కన పెట్టింది. హైకోర్టు తన అధికార పరిధిని మించిపోయింది, విచారణలో పాల్గొనే హక్కు బాధితులకు నిరాకరించిందని సుప్రీం పేర్కొంది. హైకోర్టు అనేక అసంబద్ధమైన సమస్యలను పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసుకు అనవసర ప్రయోజనం కల్పించాల్సిన చట్టపరమైన అవసరం లేదని

- మిగతా 2లో

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఈ-కామర్స్‌పై జాతీయ విధానం రావాలి
- ఆన్‌లైన్, సైబర్ సెక్యూరిటీపై శ్రద్ధ తీసుకోవాలి
- తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం నిర్లక్ష్యం
- అనేక పథకాలకు కేంద్రం మోకాలడ్డు

పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ భేటీలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్18: ఈ-కామర్స్‌పై కేంద్ర ప్రభుత్వం సత్వరమే జాతీయ విధానాన్ని తీసుకుని రావాలని తెలంగాణ ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ అండ్ కామర్స్ సమావేశం నగరంలోని శాసనసభ కమిటీ హాలులో జరిగింది. కమిటీ చైర్మన్ విజయ సాయిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు సీనియర్ ఎంపీలతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల ప్రతినిధులు, బ్యాంకింగ్, ఈ-కామర్స్ సంస్థలకు చెందిన సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సీఎస్ సోమేశ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు ఇతర శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక, సాఫ్ట్‌వేర్ రంగంలోని విప్లవాత్మక మార్పులను భారతదేశం అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన విధానపరమైన నిర్ణయాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై వేగంగా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈ-కామర్స్‌పై జాతీయపరమైన పాలసీని సత్వరమే తీసుకురావాలన్న కేటీఆర్.. ఇందులో ఈ-కామర్స్‌కు అనుబంధంగా ఉన్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ, మొబైల్ పేమెంట్స్, అత్యుత్తమ ఇంటర్‌నెట్ సౌకర్యం

- మిగతా 2లో

## పాలమూరు కోసం బీజేపీ ఏంచేసింది ?

- కర్నాటకలో పనులకు 40శాతం మంత్రులకు కమిషన్లు
- గుజరాత్‌లో కరెంటు కావాలని రైతులు రోడ్డెక్కుతున్నారు
- కర్నాటక వెళ్లి అక్కడ పాదయాత్ర చేయి
- బండి సంజయ్‌కు సవాల్ చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్18: బిజెపి పాలన గురించి పక్క రాష్ట్రం వెళ్లి తెలుసుకోవాలని మంత్రి కెటిఆర్ బండి సంజయ్‌కు సలహా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీ పాదయాత్రలను అడ్డుకునే కుట్ర చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను పలువురు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బండి వ్యాఖ్యలపై కేటీఆర్ గాటుగానే స్పందించారు. బండి సంజయ్ గద్వాల, వనపర్తి జిల్లాలోనే పాదయాత్ర చేస్తున్నారని, పక్కనే పది కిలోమీటర్లు దాటి వెళ్తే కర్నాటక రాయ్‌చూర్ జిల్లా ఉందని, అవసరమైతే కార్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడికి వెళ్లి బీజేపీ పాలన గురించి అడిగి తెలుసుకో వాలన్నారు. కర్నాటకలోని రాయ్‌చూర్, యాదగిరి, బీదర్ జిల్లాలో గానీ తెలంగాణలో ఇస్తున్నట్లు 24 గంటల కరెంటు, ఇంటింటికీ నీళ్లు, రైతుబంధు, రైతుబీమా, తెలంగాణలో ఇస్తున్న తరహాలో పింఛన్లు వస్తున్నాయా? చూడాలన్నారు. కర్నాటకలో పనులకు 40శాతం మంత్రులకు కమిషన్లు ఇవ్వాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. గుజరాత్‌లో ఇవాళ కరెంటు కావాలని రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని.. ఇక్కడ బండి సంజయ్ ఎవరి కోసం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయ్‌చూర్ బీజేపీ ఎమ్మెల్యే తెలంగాణలో పాలన, సంక్షేమం బాగుందని.. మమ్మల్ని తీసుకెళ్లి తెలంగాణలో కలపమంటున్నానంటూ విజ్ఞప్తి చేస్తున్నట్లు గుర్తు చేశారు. పాదయాతను అడ్డుకునే ఖర్మ మాకు లేదని.. కావాలంటే పక్కకున్న కర్నాటక వెళ్లి చూసిరా..

- మిగతా 2లో

## దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

- ఒక్కరోజులోనే రెండింతలు పెరిగిన సంఖ్య
- షాంఘైలో కరోనాతో తాజాగా ముగ్గురు మృతి

న్యూఢిల్లీ,ఏప్రిల్18: దేశంలో కరోనా కేసుల సంఖ్య భారీగా పెరిగింది. ఆదివారం 1,150 మందికి వైరస్ సోకగా.. సోమవారం ఆ సంఖ్య 2,183కి చేరింది. క్రితం రోజుతో పోల్చితే కొత్త కేసులు దాదాపు రెట్టింపు అయ్యాయి. వైరస్ కారణంగా మరో 214 మంది ప్రాణాలు కోల్పోయారు. మొత్తం కేసుల సంఖ్య 4,30,44,280కు చేరగా.. మరణాల సంఖ్య 5 లక్షల 22వేలకు సమీపించింది. యాక్టివ్ కేసులు 11,500కుపైగా ఉన్నాయి. మరోవైపు దేశంలో కరోనా టీకా పంపిణీ వేగంగా

- మిగతా 5లో




## తెలంగాణలో యూరియాను సిద్ధంచేయండి

- ఎరువులను కూడా అందుబాటులో ఉంచాలి
- ఎరువుల వినియోగంలో రైతులను చైతన్యం చేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్18: వచ్చే నెలాఖరు నాటికి ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధంగా ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. అలాగేరైతులకు ఎరువువల వినియోగంలో తగుసూచనలు చేయాలన్నారు. రాష్ట్రానికి అవసరమైన డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను జూన్ 15 నాటికి

- మిగతా 2లో

## ప్రజానాడి




## బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత

- అడ్డుకునే ప్రయత్నం చేసిన టీఆర్ఎస్ కార్యకర్తలు
- బీజేపీ, టీఆర్ఎస్ పరస్పర నినాదాలతో టెన్షన్
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు
- కేసీఆర్ హామీలు విస్మరించారని యాత్రలో సంజయ్ విమర్శలు
- పెట్రో ధరలపై నిలదీసేందుకు వచ్చాం
- బీజేపీని అడిగితే తప్పేముందన్న టీఆర్ఎస్

జోగులాంబ గద్వాల,ఏప్రిల్18: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాద యాత్రలో ఉద్రిక్తత నెలకొంది. ఇటిక్యాల మండలం వేముల గ్రామంలో పాదయాత్రను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో పోటా పోటీగా బీజేపీ, టీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేసుకున్నారు. సంజయ్ గో బ్యాక్ అంటూ టీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. ప్రతిగా కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో... రెండు పార్టీల కార్యకర్తలను పోలీసులు చెదరగొట్టారు. అయితే సంజయ్ యాత్రను అడ్డుకోవటంపై బీజేపీ నేతలు మండిపడ్డారు.

అంతకుముందు అలంపూర్ నియోజకవర్గంలోని వేముల గ్రామంలో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరం నీళ్లను ఫాంహౌస్‌కు తరలించేందుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలకు నీళ్లు ఎందుకు ఇవ్వటం లేదో కేసీఆర్ చెప్పాలన్నారు.

- మిగతా 2లో



## లఖింపూర్ ఖేరీ ఘటనలో ఆశిష్ బెయిల్ రద్దు

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. గతేడాది అక్టోబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీ ప్రాంతంలో చెలరేగిన హింసాకాండకు సంబంధించిన కేసులో కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా కీలక నిందితుడుగా ఉన్నాడు. అక్టోబరు 9వతేదీన ఆశిష్ మిశ్రాను అరెస్టు చేయగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో బెయిల్ మంజూరైంది. అక్టోబర్ 3న ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య పర్యటనకు ముందు జరిగిన హింసాత్మక ఘటనలో నలుగురు రైతులతో సహా ఎనిమిది మంది మరణించారు. నలుగురు రైతులపైకి దూసుకెళ్లిన కారులో ఆశిష్ మిశ్రా ఉన్నారని రైతు సంఘాలు ఆరోపించగా, కేంద్ర మంత్రి కుమారుడు ఆ వాదనలను ఖండించారు. నిరసన తెలిపిన రైతులను హత్య చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కుట్ర జరుగుతోందని లఖింపూర్ ఖేరీ హింసాకాండ ఘటనపై విచారణ జరుపుతున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పేర్కొంది. అంతకుముందు అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఆశిష్ మిశ్రాకు బెయిల్ మంజూరు చేసింది. అయితే కోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.

వారంలోపు లొంగిపోవాలని మిశ్రను ఆదేశించింది. అతనికి బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. బాధితుల పక్షాన ఉన్న అంశాలను హైకోర్టు పట్టించుకోలేదని తెలిపింది. హైకోర్టు తన అధికార పరిధిని అతిక్రమించిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. మిశ్రా బెయిల్ విషయంపై సుప్రీంకోర్టులో ఈనెల 4న కూడా విచారణ జరిగింది. ఆశిష్ మిశ్రకు బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ హైకోర్టు చెప్పిన కారణాలపై భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసింది. అదే సమయంలో సర్వోన్నత న్యాయస్థానం నియమించిన ప్రత్యేక దర్యాప్తు కమిటీ (సిట్) సూచనలను యూపీ ప్రభుత్వంపై పట్టించుకోకపోవడంపైనా అసంతృప్తి వ్యక్తం చేసింది. బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు ప్రకటిస్తూ.. విచారణలో కొన్ని కీలక అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం తన అభిప్రాయాలను వ్యక్తపరిచింది. ముఖ్యంగా బెయిల్ మంజూరుకు పోస్టుమార్టం నివేదిక, గాయాలు తదితర అంశాలను అలహాబాద్ హైకోర్టు ప్రాతిపదికగా తీసుకోవడాన్ని సీజేఐ ఎన్.వి.రమణ తప్పుపట్టారు.'ఇలాంటి పిచ్చితనాన్ని అంగీకరించం. ఈ పదాన్ని వాడుతున్నందుకు క్షమించాలి. కానీ.. బెయిల్ పరిశీలనకు ఈ విషయాలు ఏ మాత్రం అంగీకారయోగ్యమైనవి కావు. అతనికి తూటా తగిలింది. కారు ఢీకొట్టింది. బండి చక్రం, స్కూటర్ ఢీకొట్టింది. ఏమిటిదంతా' అని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లు ఆశిష్ ఎవరిపైనా కాల్పులు జరపలేదని, ఇందుకు పోస్టుమార్టం నివేదికే సాక్ష్యమని బెయిల్ ఉత్తర్వుల్లో హైకోర్టు పేర్కొనడాన్ని సీజేఐ ధర్మాసనం తప్పుపట్టింది. విచారణలో తేలాల్సిన అంశాలను బెయిల్‌కు ప్రాతిపదికగా తీసుకోవడం సరికాదని పేర్కొంది. 'పోస్టుమార్టం తదితర నివేదికల్లోకి న్యాయమూర్తి ఎందుకు వెళ్లారు. బెయిల్‌పై విచారణకు గాయాలు తదితర అంశాల ప్రస్తావన అనవసరం' అని సీజేఐతో పాటు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ హిమకోహ్లిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం అభిప్రాయ పడింది. ఘటనపై దాఖలైన సుదీర్ఘ అభియోగపత్రాన్ని పట్టించుకోకుండా..కేవలం పోలీసుల ఎఫ్ఐఆర్‌పై ఆధారపడి నిందితుడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని రైతుల తరపున సీనియర్ న్యాయవాదులు దుష్యంత్ దవే, ప్రశాంత్ భూషణ్ చేసిన వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఆరోజు వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసి ఈరోజు వెలువరించింది. గతేడాది అక్టోబర్ 3న హింసాత్మక ఘటన జరిగింది. నిరసన చేస్తున్న రైతులపైకి కేంద్ర మంత్రి అజయ్ మిశ్ర కుమారుడి కారు దూసుకెళ్లింది. దీంతో నలుగురు రైతులు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు వ్యక్తమయ్యాయి. ఘటనకు సంబంధించిన వీడియో సైతం వైరల్ అయింది. దీంతో ఆశిష్ మిశ్రను పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

ఎత్తున ఈ-కామర్స్ కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ లిటరసీపైన దృష్టి సారించాల న్నారు. భారత దేశంలోని వివిధ భాషల్లో డిజిటల్ లిటరసీ ని పెంచే ప్రయత్నం చేయాలని, భారత ప్రభుత్వం చేపట్టిన భారత్ నెట్‌తో పాటు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ ఇంటర్నెట్ వంటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత



ఇచ్చి వాటికి అవసరమైన ఆర్థికపరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఇంటర్నెట్ ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించినప్పుడు అత్యంత మారుమూల ప్రాంతాల్లోని పౌరులకు కూడా ప్రపంచ స్థాయి పరిజ్ఞానం, సేవలు అందే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైబర్ నేరాలను అరికట్టే ఉద్దేశంతో నల్సార్ యూనివర్సిటీతో ప్రత్యేకంగా ఒక చట్టాన్ని రూపొందించే ప్రక్రియను ప్రారంభించిందన్నారు. ఇదే అంశంపై జాతీయ స్థాయిలో ఒక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కామర్స్ రంగంపై ఏర్పాటైన పార్లమెంట్ కమిటీ ముందు తెలంగాణ ప్రగతిని కేంద్రం ఎదుట ఉంచడంతో పాటు.. రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎదురవుతున్న వివక్షను మంత్రి కేటీఆర్‌తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా వచ్చిన విభజన హామీలతో పాటు వివిధ పథకాల కింద రావాల్సిన సహాయ సహకారాలను అందించాలని, కేంద్రం శీతకన్ను వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి దక్కాల్సిన బయ్యారం స్టీల్ ప్లాంట్ నుంచి మొదలుకొని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నేషనల్ డిజైన్ సెంటర్, ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాల వరకు అనేక హామీలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అడిగిన ఇండస్ట్రియల్ కారిడార్‌లతో పాటు డిఫెన్స్ కారిడార్ ఫార్మాసిటీ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లకు అవసరమైన ఆర్థిక సహాయం వంటి అనేక అంశాలపై కేంద్రం స్పందించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ రంగ సంస్థలను పునరుద్ధరించడంపైన అత్యంత విశ్వాసం కలిగి ఉందని, ఈ దిశగా ఆదిలాబాద్ లోని సీసీఐని పునరుద్ధరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడున్నర సంవత్సరాలలోనే దేశంలో అత్యంత విజయవంతమైన రాష్ట్రంగా నిలిచిన తెలంగాణకు కేంద్రం ప్రోత్సాహం ఇవ్వడంలో చొరవ చూపడం లేదన్నారు. నిర్ణయాలు రాజకీయాలకు అతీతంగా ఉన్నప్పుడే భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు. తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధి అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని, ఏడున్నర సంవత్సరాలుగా తలసరి ఆదాయంతో పాటు జీఎస్‌డీపీ వంటి అంశాల్లో రెట్టింపు వృద్ధిని నమోదు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి వచ్చే సంపద దేశంలోని ఇతర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగం జరుగుతుందన్న అంశం తమకు గర్వకారణంగా ఉందని, అయితే తెలంగాణ అభివృద్ధికి కేంద్రం మరింత సహకారం అందించాలని అన్నారు. మేకిన్ ఇండియా నినాదం నిజరూపం దాల్చాలంటే కేంద్ర ప్రభుత్వం మరిన్ని పారిశ్రామిక ప్రోత్సాహకాలతో పాటు విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. దేశంలోని సూక్ష్మ, మధ్య తరహా పారిశ్రామిక రంగానికి ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి పెద్ద ఎత్తున ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని హామీలు కూడా అమలు చేయకుండా తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతోందని మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్షను సమావేశంలో ప్రస్తావించారు. ఈ కామర్స్ రంగానికి ప్రోత్సాహం, నియంత్రణ తదితర అంశాలపై భేటీలో చర్చ కొనసాగింది. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం మొండిచేయి చూపుతోందని కేటీఆర్ ఆరోపించారు. వివిధ పథకాల కింద రావాల్సిన నిధులివ్వకుండా కేంద్రం శీతకన్ను వేస్తోందని.. కేంద్రం బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఎన్‌డీసీ, ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఇవ్వడం లేదన్నారు.తెలంగాణకు దక్కాల్సిన బయ్యారం స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నేషనల్ డిజైన్ సెంటర్, ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాల వరకు అనేక హామీలను కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ అడిగిన ఇండస్ట్రియల్ కారిడార్లతోపాటు డిఫెన్స్ కారిడార్ ఫార్మాసిటీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులకు అవసరమైన ఆర్థికసాయం వంటి అనేక అంశాలపై కేంద్రం స్పందించడం లేదు. తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధి అనే విషయాన్ని కేంద్రం గుర్తించాలని అభిప్రాయపడ్డారు.

### తెలంగాణలో యూరియాను
## సిద్ధంచేయండి

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులో ఉంచాలని సూచించారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో సీజన్ ముందే ప్రారంభమవుతుందని, దీంతో పక్కా ప్రణాళికతో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. వానాకాలం ఎరువుల సరఫరాపై హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఎరువుల తయారీకి అవసరమైన ముడి సరుకుల కొరతను సాకుగా చూపి కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు ఎరువుల సరఫరాను జాప్యం చేస్తున్నదని తెలిపారు. ఇది ఏమాత్రం సముచితం కాదన్నారు. అవసరమైన ఎరువుల కోసం కేంద్ర ఎరువులు, రసాయన శాఖకు లేఖ రాశామని మంత్రి చెప్పారు. వివిధ పోర్టుల్లో అందుబాటులో ఉన్న డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రాష్ట్రానిపంపించాలని విజ్ఞప్తి చేశామన్నారు. వానాకాలానికి సంబంధించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 24.45 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కేటాయించిందని వెల్లడించారు. దీనికి కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఇందులో 10.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 9.4 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 2.3 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, 2.25 లక్షల మెట్రిక్ టన్నుల ఎంఓపీ, ఎస్ఎస్పీ ఉన్నాయన్నారు. రైతులు ఎరువులు మూస పద్ధతిలో కాకుండా పంటకు అవసరమైన మేరకు, నేలలో పోషకాల లభ్యతను బట్టి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వినియోగించాలన్నారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నేల ఆరోగ్యం మీద రైతులు శ్రద్ధపెట్టాలని, ప్రభుత్వం అందించే పచ్చిరొట్ట ఎరువులు వినియోగించాలిలని సూచించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించేలా ఫెర్టిసైడ్ కంపెనీలు భాద్యత తీసుకోవాలని చెప్పారు. మే నెలలో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా 421 కొనుగోలు సెంటర్లు

### గన్నీ సంచుల సమస్యరాకుండా చర్యలు

జగిత్యాల,ఏప్రిల్18: జిల్లాలో మరో పక్షం రోజుల తర్వాత కోతలు ప్రారంభం అయి, కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. ఈ క్రమంలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గతంలో ఎదురైన సమస్యలు దృష్టిలో ఉంచుకొని సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరా శాఖాధికారి చందన్ కుమార్ పేర్కొన్నారు. ఈనెలలో రేషన్ దుకాణాల నుంచి కొన్ని బ్యాగులను వచ్చే నెలలో మరికొన్ని గన్నీ బ్యాగులను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రా రైస్ మిల్లులు, రైస్ మిల్లుల నుంచి సైతం గన్నీ బ్యాగులను సేకరించాలని భావిస్తున్నారు. దీంతో సమస్యలను చాలా వరకు అధిగ మిస్తామని అధికారులు ధీమాతో ఉన్నారు. , ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 5.40 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. దీని కోసం 1.30కోట్ల గన్నీ బ్యాగుల అవసరమని అంచనా వేశాము. జిల్లా వ్యాప్తంగా 421 సెంటర్లు ప్రారంభించి ధాన్యం సేకరణకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎటువంటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేసుకు నేందుకు ఆదేశాలు జారీ చేసింది.

జిల్లాలో 421 కొనుగోలు సెంటర్ల ఏర్పాటుకు అధికారుల కసరత్తు చేస్తున్నారు. కోతలు ఇంకా ప్రారంభం కానుందన కొనుగోలు కేంద్రాలు ప్రా రంభం అయ్యే లోపు సుమారు 40లక్షల గన్నీ సంచులు అందుబాటులో ఉంచుతామని సివిల్ సప్లై అధికారులు పేర్కొన్నారు. గన్నీ సంచుల కొరతను అధిగమించేందుకు అధికార యంత్రాంగం పగడ్బందీ చర్యలు చేపడుతుందని వారు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని 18 మండలాల్లో ప్రస్తుత యాసంగిలో 2,08,200 ఎకరాల్లో రైతులు వరిని సాగు చేస్తున్నారు. ఇందుకు గానూ 5.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనాలున్నాయి. ఇందుకు 421 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఏప్రిల్ చివరి నాటికి లక్ష మెట్రిక్ టన్నులు, మే చివరి నాటికి 4లక్షల మెట్రిక్ టన్నులు, జూన్‌లో 40వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. గతేడాది మాదిరిగానే 252 పీఏసీఎస్, 162 ఐకేపీ, 7వ్యవ సాయ మార్కెట్ యార్డులు కలిపి మొత్తం 421 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచేందుకు చర్యలు చేపడుతుంది జిల్లా అధికార యం త్రాంగం. దీంతో పాటు ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు ఏఈ వోల ను వ్యవసాయ అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

## నర్సింగ్ కళాశాల వసతి గృహం తనిఖీ

### కళాశాల,హాస్టర్ నిర్మాణానికి 40 కోట్లు
### స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వెల్లడి

కామారెడ్డి,ఏప్రిల్18: బాన్సువాడ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తులో నర్సింగ్ కాలేజీ విద్యార్థినుల కోసం తాత్కాలికంగా వసతి గృహన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్డీవో రాజాగౌడ్‌తో కలిసి అకస్మాత్తుగా వసతిగృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో కలియ తిరుగుతూ సౌకర్యాలను గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ సదుపాయాలు బాగున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేవని విద్యార్థినులు తెలపడంతో స్పీకర్ పోచారం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. శాశ్వత ప్రాతిపదికన నర్సింగ్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణానికి రూ. 40 కోట్లు మంజూరయ్యాయి. ఈ నెలలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. అన్ని వసతులతో నూతన భవనాన్ని త్వరగా నిర్మించి వచ్చే ఏడాదికి అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థినులతో కలిసి స్పీకర్ అల్పాహారం చేశారు. ఆహారం బాగుందని ఇదే నాణ్యతను కొనసాగించాలని సూచించారు.

## బండి సంజయ్ యాత్రలో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవటం లేదన్నారు. పాలమూరు ప్రాజెక్టులను కేసీఆర్ విస్మరించారని డీకే అరుణ అన్నా. ఆర్డీఎస్ ద్వారా జిల్లాకు నీళ్లు ఇవ్వాలన్నారు. ఈ క్రమంలో జిల్లాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ పాదయాత్రలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.



బండి సంజయ్ ఇటిక్యాల మండలం వేములలో ప్రసంగించిన అనంతరం పాదయాత్ర కొనసాగుతుండగా కొంతమంది తెరాస కార్యకర్తలు పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు తెరాస కార్యకర్తలను చెదరగొట్టారు. వారిని వేరే ప్రదేశానికి తరలించారు. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న తెరాస కార్యకర్తల వైపు భాజపా శ్రేణులు దూసుకెళ్లాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో... సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా భాజపా కార్యకర్తలు నినాదాలు చేశారు. అప్రమత్తమైన భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కలగజేసుకొని పార్టీ కార్యకర్తలకు నచ్చజెప్పడంతో పాదయాత్ర తిరిగి కొనసాగింది. ఉద్రిక్తతకు ముందుగా వేములలో ప్రసంగించిన బండి సంజయ్.. రాష్ట్రంలో తెరాస పాలనపై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలేవీ ఇంతవరకూ నెరవేర్చలేకపోయారని ధ్వజమెత్తారు. నీళ్లు, నియామకాల విషయంలో కేసీఆర్ మాట తప్పారన్న బండి సంజయ్... కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. నేడు వేముల నుంచి బట్ల దిన్నె, షాబాద్ మీదుగా ఉ దండపూర్ వరకు పాదయాత్ర సాగనుంది. కేసీఆర్ ఎన్నికల్లో గెలిస్తే గద్వాల జిల్లాకు నీళ్లిస్తామన్నారు. ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. అన్నీ హామీలే కానీ అమలులో మాత్రం శూన్యం. లీటర్ పెట్రోల్‌కు రూ.30 కమిషన్ తీసుకుంటూ కేంద్రాన్ని బదనాం చేస్తున్నారు.

ప్రజలంతా ఈ మోసాన్ని గమనించాలని బండి సంజయ్ అన్నారు. దేశవ్యాప్తంగా ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పలేక తమపై దాడికి దిగిన దని స్థానికులు తెలిపారు. బీజేపీ నాయకుల దౌర్జన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

### వడ్లు కొనుగోళ్లలో కేంద్రం కుంటిసాకులు

**36లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్న రైతులు**
**కేంద్రాలకు నాణ్యమైన వడ్లు తీసుకుని రావాలి**
**తేమ, మట్టిపెల్లలు లేకుండా చూసుకోవాలి**
**అధికారులతో సమీక్షలో మంత్రి హరీష్‌రావు**

సంగారెడ్డి,ఏప్రిల్18(ఆర్ఎన్ఎ: తెలంగాణ వడ్లు కొనకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని కేంద్రం తీరుపై ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ÷ర్ అయ్యారు. యాసంగిలో మన వద్ద 36 లక్షల ఎకరాల్లో వరి పండిస్తున్నారు. దేశంలోనే యాసంగిలో అత్యధిక విస్తీర్ణంలో వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి వడ్ల కొనుగోలుపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మీద 4,700కోట్ల రూపాయల భారం పడిందన్నారు. ఈసారి రా రైస్‌గా పట్టిస్తున్నాం కావున వడ్లు తడిస్తే పనికి రావన్నారు. వడ్లు తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు, అధికారులకు మంత్రి సూచించారు. కొనుగోలు కేంద్రల వద్ద టార్పాలిన్ పట్టాలు ఎక్కువ సమకూర్చుకోవాలన్నారు. వడ్ల కొనుగోలు జరిగే రోజుల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. వడ్లు కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించినా, రైతులకు ఇబ్బందులు కలిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైన చోట ప్రైవేట్ గోదాములు అద్దెకు తీసుకోవాలి. రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ధాన్యం పూర్తి ఆరబెట్టి తీసుకుని రావాలన్నారు. తేమ,మట్టిపెల్లలు లేకుండా తీసుకుని వస్తే కొనుగోలుకు ఆటంకం ఉండదన్నారు. లేకుండా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు.



## పాలమూరు కోసం బీజేపీ ఏంచేసింది ?

మొదటిపేజీ తరువాయి..

అక్కడ బీజేపీ ఎలా ఉందో ?.. ఇక్కడ ఎలా ఉందో చూసి సిగ్గు తెచ్చుకో అంటూ మండిపడ్డారు. బండి సంజయ్ ఏం మొఖం పెట్టుకొని పాదయాత్ర చేస్తున్నాడని కేటీఆర్ ప్రశ్నించారు. 'పాలమూరు ఎత్తిపోత పథకానికి జాతీయ హోదా ఇవ్వం.. పక్కనే ఉన్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తాం' అని సిగ్గులేకుండా చెప్పుకు తిరుగుతున్నావా?.. పక్కనే ఉన్న కర్నాటక ప్రభుత్వానికి మాత్రం వేల కోట్లు ఇచ్చి సహకరిస్తాం, ఇక్కడ నీతి ఆయోగ్ చెప్పినా ఒక్క పైసా ఇవ్వమని చెప్పి తిరుగుతున్నావా?.. కృష్ణా నది మీద కృష్ణా రివర్ బోర్డ్ అనే శిఖండి సంస్థను తెచ్చి పాలమూరు ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వకుండా, నదీ జలాల వాటా తేల్చకుండా ఏడేళ్ల నుంచి కేంద్రం తాత్సారం చేస్తున్నందుకా ?.. పాలమూరులోని వెనుకబడిన అలంపూర్ నుంచి మాచర్ల దాకా నాగర్ కర్నూల్ మీదుగా రైలు లైన్ మంజూరు చేయలేదు.. రైల్వే ప్రాజెక్టుల్లో తెలంగాణకు అన్యాయం చేసినం.. అయినా సిగ్గ లేకుండా యాత్రలు చేస్తమని తిరుగుతున్నవా? అంటూ ధ్వజమెత్తారు. ఏం మొఖం పెట్టుకొని తిరుగుతున్నావని.. పాలమూరుకు చేసిందేందని ప్రశ్నించారు. ఇవాళ మొత్తం ప్రతి గ్రామంలో పథకాలు మావే.. ప్రతి గ్రామం మా మోదీ పైసలే ఉన్నాయని చెబుతున్నాడన్నారు. ఇదే నిజమైతే నేను సవాల్ చేస్తున్నా.. బండి సంజయ్ చెప్పిన మాట నిజమే అయితే.. పక్కన కర్నాటకనే ఉందని, ఎక్కడ ఎందుకు లేవని ప్రశ్నించారు. అక్కడి గ్రామాల్లో వైకుంఠ ధామాలు, నర్సరీలు, ఊరూరా హరితహారం లేదని, ఇంటింటికీ నల్లాలు లేవని, రైతుబంధు, రైతుబీమా పథకాలు ఎందుకు




లేవన్నారు. బండి చెప్పే మాటలన్నీ అసత్యాలేనని ప్రజలకు తెలుసునన్నారు. జోగులాంబ ఆలయం వద్ద నుంచే పాదయాత్ర ప్రారంభించాడని, జోగులాంబ ఆలయానికి నీ ప్రభుత్వం నాలుగు పైసలు ఇచ్చిందా? అని ప్రశ్నించారు. వేములవాడ ఆలయానికి ఇచ్చారా? జోగులాంబ ఆలయానికి ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెల్లారి లేస్తే రాముడు రాముడు అంటారనీ.. మరి భద్రాద్రి రాముడికి ఇచ్చారా? కేంద్ర ప్రభుత్వం ఎవరికి ఇచ్చిందని మండిపడ్డారు. ఇకనైనా పనికిమాలిన అపసవ్యపు కూతలు మానాలని హితవు పలికి, ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అంటున్నారని.. కేంద్రంలో ఉన్నది బీజేపీయేనని.. దేశవ్యాప్తంగా ఉచితంగా విద్య, వైద్యం అందిస్తానంటే ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉచిత విద్య, వైద్యం అందించాలని, ప్రైవేటు హాస్పిటళ్లు, విద్యా సంస్థలను ఎత్తివేద్దామని.. దమ్ముంటే మోదీకి చెప్పి చట్టం చేసి పాస్ చేయించాలని, తాము మద్దతిస్తామన్నారు. బండి డొల్లమాటలు, సొల్లు పురాణం నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని, తప్పకుండా తగిన రీతిలో బుద్ధి చెబుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. రాయచూర్ ఎమ్మెల్యే ఇప్పటికే పలుమార్లు రాయచూర్‌ను తెలంగాణలో కలపాలన్నారని గుర్తు చేశారు. అక్కడికి వెళ్లి చూసొచ్చి సిగ్గు తెచ్చుకోవాలని బండి సంజయ్‌పై కేటీఆర్ మండిపడ్డారు. నీ పాదయాత్రను అడ్డుకునే ఖర్మ మాకేం లేదని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు.




జగిత్యాల జిల్లా కేంద్రం ప్రజావాణిలో అంబారి పేట్ లో అదనపు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు కథలాపూర్ మండల రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వినతిపత్రాన్ని ఇవ్వగా వెంటనే స్పందించి ఆదనపు వరి ధాన్యం కొనుగోలు అనుమతి మంజూరు చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి. పాల్గొన్న కథలాపూర్ మండల మార్కెట్ కమిటి చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు, ఎంపీటీసీ వేముల గంగారాజం, జిల్లా రైతు సమితి సభ్యులు చిటి విద్య సాగర్ రావు, చిన్నయ్య

## అనారోగ్యంతో మృతి చెందిన
# కుటుంబానికి బియ్యం వితరణ

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నేలపోగుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వడ్లకొండ బద్రి కుటుంబాన్ని పరామర్శించిన సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి దళిత రత్న నేలపోగుల



యంపిటిసి గుగిల్ల నర్సయ్య ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ వితరణ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగిల్ల కొమురయ్య, ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డు సభ్యులు ఆకుల కరుణ, వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ యాకలక్ష్మి, అబ్బ సాయిలు, సీనియర్ నాయకులు బండి సోమయ్య, మైల సాయిలు, గుగిల్ల రామచంద్ర, గుగిల్ల సామెల్, ఆకుల సత్తయ్య, కమ్మరి సత్తయ్య, మెంటన కృష్ణ, మైల ఉప్పలయ్య, వడ్లకొండ సత్తయ్య, గైని బిచ్చుగౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకులను కలిసిన జనగామ కాంగ్రెస్ నాయకులు

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థాయి సమీక్ష సమావేశం కు వెళ్లే క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజేషన్ ఇంఛార్జి, వరంగల్



పార్లమెంట్ ఇంఛార్జి అంజన్ కుమార్ యాదవ్, టీపీసీసి ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సభాన్ని చంద్రశేఖర్‌ని జనగామ జిల్లా పెంబర్తి బై పాస్ రోడ్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా జనగామ కాంగ్రెస్ శ్రేణులు కలిశారు. వీరి వెంట వరంగల్ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఉన్నారు. వారిని కలిసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సర్వల నర్సింగరావు, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ, వివిధ మండలాల నాయకులు ఎండీ అసిఫ్(అఫు), పిడుగు రమేష్, దేవరాయ రాజు, రాగం నారాయణ, బండ ప్రభాకర్, బల్నే నరేష్, బడికే చంద్రం, రమగళ్ళ అఖిల్, పన్నీరు పవన్, చాపల కనకరాజు, గ్యారే క్రాంతి, సుంచు సురేష్, నర్రా నవీన్, గుగిల్ల అఖిల్, మదేనేపల్లి కపిల్, వల్లాల రాకేష్, శ్రీనివాస్, రాజు ఉన్నారు.

## లయన్ జైన రమేష్‌కు అంతర్జాతీయ పిన్‌తో ఘనసత్కారం

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షులు జైన రమేష్‌కు జిల్లాలో అన్ని రంగాలలో ఉత్తమమైన సేవలు అందించినందుకు



అంతర్జాతీయ పిన్ ఘన సత్కారం లభించింది. లయన్స్ క్లబ్ జిల్లా 320ఎఫ్ లో సేవా రాజీవం పేరున హన్మకొండ లో జరిగిన 6వ వార్షిక జిల్లా సదస్సులో ముఖ్యఅతిధి త్రివేంద్రం ప్రాంతానికి చెందిన లయన్స్ పూర్వ అంతర్జాతీయ డైరెక్టర్ (పిఐడి) లయన్ ఆర్. మురుగన్ చేతులమీదుగా సత్కారం పొందారు. ఈ సందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ.... ఇలాంటి అత్యుత్తమైన సత్కరాన్ని పొందినందుకు సంతోషం గాను గర్వంగాను ఉందని అన్నారు. దీనికి సహకరించిన జిల్లా గవర్నర్ ముచ్చా రాజిరెడ్డికి క్లబ్ సభ్యులు, ఇతర లయన్స్ పెద్దలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు కూడా సమాజం కోసం తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తానని రమేష్ తెలిపారు.

వైయస్సార్ టి.పి.
జనగామ నియోజకవర్గం
కోఆర్డినేటర్‌గా ఇందుర్తి వెంకట్ రెడ్డి
నియామకం



# ఉత్తమ పరిశోధనలను సమాజం గుర్తిస్తుంది

**కె.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.రమేష్**

**వరంగల్, ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న ఉత్తమ పరిశోధనలకు సమాజం తప్పకుండా ఏదో ఒకరోజు గుర్తిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం హన్మకొండలోని



వాగ్దేవి కాలేజీ ఆడిటోరియంలో డాక్టర్ పొన్నాల ఉపేందర్ రాసిన 'వల్లంపట్ల నాగేశ్వర్రావు సమగ్ర సాహిత్యం-పరిశీలన' పిహెచ్ గ్రంథం ఆవిష్కరణోత్సవం జరిగింది. సభకు మువ్వ శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించగా కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయాల్లో అన్ని విభాగాల్లో విస్తృతంగా పరిశోధనలు సాగుతున్నాయన్నారు. వాటిలో కార్యక్షేత్రంలోకి వెళ్లి ప్రజల నుంచి సమాచారం సేకరించిన పరిశోధకుల గ్రంథాలకు భవిష్యత్తులో తప్పకుండా మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. డాక్టర్ పొన్నాల ఉపేందర్ వల్లంపట్ల నాగేశ్వరరావు చేసిన పరిశోధన ఉత్తమమైందని కొనియాడారు. సామాజిక చైతన్యంలో కీలక పాత్ర పోషించిన వల్లంపట్ల నాగేశ్వరరావు లాంటి సామాజిక చైతన్య కళాకారుల సేవలను పరిశోధకుడు తనదైన శైలిలో అధ్యయనం చేసిన సాహిత్య చరిత్రలో భాగం చేయడాన్ని వైస్ ఛాన్సలర్ ప్రశంసించారు. పరిశోధనలు కేవలం డాక్టరేట్ల కోసం కాకుండా సామాజిక విలువలు, సాహిత్య విలువలను, చైతన్యాన్ని ప్రజల్లో నింపడానికి కృషి చేయాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయం సెనెట్ మెంబర్ డాక్టర్ సీతారామ్ మాట్లాడుతూ పొన్నాల ఉపేందర్ పరిశోధన గ్రంథాన్ని అధ్యయనం చేయడం ద్వారానే అతని కృషిని గుర్తించగలమని చెప్పారు. సుమారు 600 పేజీల పరిశోధన గ్రంథం ప్రచురించడం మామూలు విషయం కాదని పేర్కొన్నారు. సామాజిక స్పృహతో సాహిత్యంలో యువ పరిశోధకులు చేస్తున్న కృషిని విశ్వవిద్యాలయం తప్పకుండా గుర్తించాలని కోరారు. ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పరిశోధనలు చాలా జరుగుతున్నప్పటికీ శాస్త్రీయ అధ్యయనం, సృజనాత్మకత లోపించిన పరిశోధనలు కాలగర్భంలో కలిసిపోతాయని హెచ్చరించారు. చాలా మంది పరిశోధకులు తమ పరిశోధనలు ముద్రించుకోలేక పోతున్నారని చెప్పారు. వేణుముద్దల నరసింహారెడ్డి, పాల్కురికి సోమనాథుడి కృతులపై పరిశోధించి 12 వందల పేజీల అద్భుతమైన గ్రంథాన్ని రాశారని వివరించారు. 40 ఏళ్ల వయసుల్లో కన్నుమూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన గ్రంథాన్ని త్వరలోనే తెలంగాణ ప్రజలకు అందుబాటులోకి రానుందని తెలిపారు.

ఈ సందర్భంగా పరిశోధన గ్రంథాన్ని ఆచార్య బన్న ఐలయ్యకు ఘనంగా సభా మందిరంలో ఆహుతుల కరతాళ ధ్వనుల మధ్య అంకి తోత్సవాన్ని డాక్టర్ పొన్నాల ఉపేందర్ ఘనంగా నిర్వహిం చారు. పుస్తకాన్ని అధ్యాపకుడు డాక్టర్ కర్రె సదాశివ సభలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితి వేత్తలు వి.ఆర్. విద్యార్థి, డాక్టర్ రత్నమాల, డాక్టర్ పి. కృష్ణమచారి, మంతెన శంకరయ్య, డాక్టర్ టి. యాకమ్మ, బిల్లా మహేందర్, శ్రీనివాస్, కోడం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన పెరగాలి

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** ప్రజల్లో ఆరోగ్య సేవలపై అవగాహన పెంచేందుకే మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్




పాటశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 45 మంది డాక్టర్ లతో సహ 150 సిబ్బందితో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సందర్శించారు. ప్రజలకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. అదేవిధంగా ప్రజలకు కల్పించిన వసతులైన త్రాగునీరు, టెంట్,కుర్చీలు పరిశీలిస్తూ వైద్యాధికారులను ఆడిగితెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... ఆజాధిక అమృత్ మహొత్సవంలో భాగంగా దేశ వ్యాప్తంగా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై నిరుపేదల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యం తో ప్రతి రాష్ట్రంలోనూ, జిల్లాలోను, డివిజన్ లోను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నందున జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ కళాశాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. రోగ తీవ్రతను బట్టి రోగులకు సలహాలు, సూచనలను వైద్య నిపుణులు అందజేస్తూ సంబంధించిన వారిని హాస్పిటల్ కు తరలించేందుకు అంబులెన్స్, 108 వాహనాలు ఏర్పాటు చేశామని, గర్భిణీ స్త్రీలు 102 వాహనాలు, చిన్నారులకు ఆర్.బి.ఎస్.కె. వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 21 వ తేదీన స్టేషన్ ఘన్పూర్ డివిజన్ లోని విద్య జ్యోతి కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున ఆయా ప్రాంతాల ప్రజలు తప్పనిసరిగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా వైద్య అధికారి మహేందర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు సుగుణాకర్ రాజు, ప్రభుత్వ డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.600 కోట్ల అభయహస్తం సొమ్మును
# లబ్దిదారులకు అందజేయాలి

- ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్

**జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ



తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. నిరుద్యోగ భృతి, 58 ఏళ్ళకే వృద్ధాప్య పింఛను, రైతులకు లక్ష రుణమాఫీ వంటివి నేటికి ఆచరణలోకి రాకపోవడాన్ని బట్టి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఏపాటి చిత్త శుద్ధి ఉందో అర్థమవుతుందని ఆరోపించారు. సోమవారం జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి మహిళా సంఘం సభ్యులు నెల నెల ఎంత మొత్త%శీ% బ్యాంకులో జమ చేస్తారో ప్రభుత్వం కుడా అంతే మొత్తన్ని జమచేస్తూ అభయహస్తం పేరుతో మహిళలకు 500రూపాయల పింఛన్ ఇచ్చిందని, తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక దీన్ని నిలిపివేసిందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘం సభ్యులు సమకూర్చిన 600 కోట్ల సొమ్మును అరేళ్లుగా ప్రభుత్వం దగ్గరే ఉంచుకుని లబ్దిదారులకు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఈవిషయమై శాసనమండలిలో తాను ప్రస్తావించానని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాసనసభలో అభయహస్తం పథకాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించి ఏడాది గడిచిన సొమ్మును లబ్దిదారులకు ఇవ్వకపోవడంతో ఇందిరా శోభన్ అనే సామాజిక కార్యకర్త కోర్టును ఆశ్రయించగా వాయిదాల ప్రకారం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు.

ఆడబిడ్డల సొమ్ము తింటే పేరుకు రాకుండా పోతారని వాయిదాల ప్రకారం కాకుండా ఒకేసారి వెంటనే డబ్బులు అందజేయాలన్నారు. రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చినంక ఏ ఒక్క కొత్త పింఛన్లు ప్రభుత్వం ఇవ్వడంలేదని, నిరుద్యోగ భృతి ఏమైందని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. టెట్ అర్హత పరీక్షకు 6 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని వీరందరు నిరుద్యోగులు కాదా అని ఆయన ప్రభుత్వ తీరును ప్రశ్నించారు.ఎపిలో భాష పండితులకు టెట్ లో 3 వ పేపర్ రూపొందించారని, కాని తెలంగాణలో భాష పండితులకు ప్రత్యేక పేపర్ లేదని, ప్రభుత్వం వీరికి 3 వ పేపర్ రూపొందించాలని సూచించారు.

మార్చి నెలాఖరు లోపు రైతులకు 50 వేల రుణమాఫీ చేస్తామని ఆర్థిక మంత్రి హరీష్ రావు బడ్జెట్ ప్రసంగంలో శాసనసభలో ప్రకటించిన అమలు కావడంలేదని, బడ్జెట్ ప్రసంగానికి కుడా ప్రభుత్వం విలువ ఇవ్వడంలేదని అసహనం వ్యక్తంచేశారు.వరి ధాన్యం కొంటామని చెప్పడంతో అన్నీ సౌకర్యాలుండి వరి వేయని రైతులకు ఎకరానికి 10 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామాల్లో వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. సూపర్ ఫైన్ రకం ధాన్యాన్ని కామన్ రకం ధన్యంలో కలుపుతామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మాట్లాడడం సరికాదన్నారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కళ్ళేపెల్లి దుర్గయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ ఎంపిపి ధర రమేష్ బాబు, మాజీ కౌన్సిలర్ పుప్పాల అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండ శంకర్, బీరం రాజేష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

**తరిగొప్పుల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు సమయ సందర్భాలు లేకుండా వారి ఇష్టానుసారంగా ఉదయం 7:30ని వరకు ఉండవలసిన ఉపాధ్యాయులు ఉదయం 9:00 గంటల వరకు రాకపోవడం విడ్డూరం.

అందులోనూ ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారు. ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని




విద్యార్థులకు సరైన విద్య నేర్పించేలా చూసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# వైద్యరంగంలో చేసిన మరో అద్భుతం చేసిన జనగామ డా. మాచర్ల బిక్షపతి

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** మూర్ఛవ్యాధితో సంవత్సరాల పాటు బాధపడుతూ కోమాలోకి వెళ్ళిన రోగిని కల్నల్ మాచర్ల బిక్షపతి సరియైన సమయంలో సరియైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన సంఘటన జనగామలో జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే జనగామ జిల్లా వడ్లకొండ గ్రామానికి చెందిన పరమాత్మ (62) గత 10 సంవత్సరాల నుండి మూర్ఛ రోగంతో బాధ పడుతున్నారు. ఎన్నో రకాల మందులు వైద్య చికిత్స అందించిన ఫలితం లేకుండా పోయింది.ఇలాంటి పరిస్థితుల్లో అతడు కోమాలోకి వెళ్లి వెంటిలేటర్ అవసరం వరకు రాగా కుటుంబ సభ్యులు ఆదిత్య హాస్పిటల్ లో డాక్టర్ బిక్షపతిని కలిసి వ్యాధి గురించి చెప్పగా వైద్య అనుభవాలను క్రోడీకరించి చాకచక్యంగా వైద్యం అందించి 12 గంటలలో కోమా లో ఉన్న రోగిని మామూలు స్థితికి తెచ్చారు. కుటుంబ సభ్యులు డాక్టర్ ను అభినందించారు. ఇలాంటి గొప్ప వైద్యుడు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ ఇంకా ముందు ముందు ఎంతో మందికి ఆపద్బాంధవుడు గా సేవలు అందించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు జైన రమేష్ కోరారు.



జనగామ పట్టణ కేంద్రానికి చెందిన కడింగుల సబితా ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి పరామర్శించి 100 కేజీల బియ్యం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి. పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు మహేందర్ గౌడ్, జనగామ పట్టణ కార్యదర్శి సముద్రాల సందీప్, కళ్యాణ్, కుమార్, సాగర్, మధు.




మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**- ఎబివిపి వినతిపత్రం**

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** పెండింగులో ఉన్న 3289 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జనగామ అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌కు ఎబివిపి జనగామ శాఖ వినతిపత్రం



ఇచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 14 లక్షల మందిన పేద నిరుపేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ మీద ఆధారపడి చవుకుంటున్నారని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పూర్తి స్థాయిలో రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ రాని కారణంగా విద్యార్థులు విద్యను మధ్యలోనే వదిలేసి కూలి పనులకు వెళ్లాల్సిన వస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయాలని లేనియెడల లక్షలాది మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి హృతిక్ సాయి, ఆవుల మనోజ్, నితిన్, అరుణ్, ఉమేష్ హర్షవర్ధన్, సంతోష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలు

**అక్కనపేట ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలంలోని నందారం గ్రామంలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ మరియు సర్పంచ్ లింగాల ఎల్లయ్య లను బేతేలు ప్రార్థన మందిర సంఘస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ దయాకర్ మాట్లాడుతూ.... ఈస్టర్ పండుగ గుడ్ ఫ్రైడే రోజుతో మొదలుకొని మూడవ రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ఈస్టర్ పండుగ జరుపుకోవడానికి కారణం ఏమిటంటే యేసుక్రీస్తు మన కోసం మనం చేసిన పాపాల



కోసం సిలువలో మరణించి మళ్ళీ తిరిగి లేచిన పునరుత్థాన దినాన్ని ఈస్టర్ పండగ ప్రపంచ క్రైస్తవులంతా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ మండల అధ్యక్షులు లింగాల ప్రవీణ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఉద్యమాలే శరణ్యం

దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలునమ్మరని గుర్తించాలి. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నాయి. కార్మికుల ఆందోళనతో దేశవ్యాప్తంగా రెండు రోజులు బంద్ జరిగింది. దీనికితోడు విపక్ష పార్టీలు కూడా ఆందోళనకు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్ధం అవుతున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీల కు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకో బోతున్నారు. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ఉద్యమించ బోతు న్నాయి. ఇటీవల ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమా నికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో అన్ని రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులను సమీకరించేందుకు ఉద్యుక్తులు అవుతున్నారు. మోడీ ఎనిమిదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయా లను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారని విమర్శించారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు న్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవు



తున్నారని, ఎనిమిదేళ్ల మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారని దుయ్యబట్టారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని తెలిపారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశామని, కానీ ఇప్పుడు ప్రభుత్వ పాలనను కూడా ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ సర్కార్ సన్నద్ధమౌతోందని ధ్వజమెత్తారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదని, ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొం టున్నారని, సమస్యలను పరిష్కరించడంలో మోడీ సర్కార్ విఫలం అయ్యిందని గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు అవుతున్నారు. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయనున్నారు. ఇందుకు రాజకీయ పార్టీలను కూడా కలుపుకుని పోనున్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉన్నదీ తెలియ జేసే సూచికలు చూస్తే ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి జనవరి 2021తో పోల్చితే జనవరి 2022 నాటికి 13 శాతాన్ని దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టు 9.2 శాతం కాకుండా 8.9 శాతమే ఉండబోతుందని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఒమిక్రాన్, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. గతేడాది కరోనా వలన, ఇతర కారణాల వలన చమురు ఉత్పత్తుల వినియోగం తగ్గింది. కాని పెరిగిన ధరల వలన వాటికి వెచ్చించే మొత్తం మాత్రం పెరిగింది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. విపక్షాలు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. ఆయారాష్ట్రాల్లో ఉన్న పాలకపార్టీలు కూడా తమవంతుగా మంచిపాలన అందించాలి. అప్పుడే ప్రజలకూడా కలసి వస్తాయి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# కాకి బుద్ధి పోలె ...!

ఒక అడవిలో కాకి, ఎలుక జాతి విరోధాన్ని మరచి ఎంతో స్నేహంగా ఉండేవి. ప్రతి రోజు వేటకు వెళ్ళి ఆహారం సంపాదించేవి. తెచ్చిన ఆహారాన్ని రెండూ కలిసి హాయిగా భుజించేవి. మిగిలిన ఆహారాన్ని ఎలుక ఎంతో భద్రంగా దాచేది. ఆహారం దొరకని రోజు దాచుకున్న ఆహారాన్ని తినేవి.

ఇలా కొన్నాళ్ళు గడిచింది. ఒక రోజు కాకి ఏడుస్తూ ఎలుక దగ్గరకు వచ్చింది. " ఎందుకు ఏడుస్తున్నావు "అని అడిగింది ఎలుక. వర్షాకాలం వస్తుంది కదా! నేను బయటకు వెళ్లలేను. తినడానికి తిండి గింజలు లేవు. ఎలాగు బతికేది " అందుకే ఏడుస్తున్నాను అన్నది కాకి. "ఇంత మాత్రానికే ఏడవాలా.... నా కన్నం లో చాలా తిండిగింజలు దాచాను. ఇద్దరం తిందాంలే.. అని ఎంతో అన్యోన్యంగా అన్నది ఎలుక.



అయితే నేను ఒక ప్లాస్టిక్ కవర్ తెస్తాను. అందులో తిండిగింజలు దాచి పెడితే పాడు కావు. అనింది కాకి. వెంటనే గాలిలో ఎగురుతున్న ఒక కవరు తెచ్చి ఇచ్చింది. ఇటివ్వు ఆ కవరు. దానిలో గింజలు పోసి కన్నం లోనే దాస్తాను అన్నది ఎలుక.
కన్నం లో అయితే నేల తేమగా ఉంటుంది . ఆహారం చెడిపోతుంది. అందుకే ఆ కవర్ సంచిని చెట్టు తొర్ర లో దాద్దాం. సురక్షితంగా ఉంటుంది అన్నది కాకి. సరే ఎంతగానో అంటుంది కాకి అని, దాని మాటలు నమ్మి అలాగే కానివ్వు అంది ఎలుక. వెంటనే కాకి చెట్టు పైకి ఎగిరి తొర్రలో ఆ కవర్ను భద్రంగా దాచింది.

వర్షాకాలం ప్రారంభం కావడంతో కాకి ఎక్కడికి పోలేక ఎలుకకు తెలియకుండా చెట్టు తొర్రలో ని గింజలను పూర్తిగా తినేసింది. ఎలుకకు ఆకలి వేసి తొర్రలో చూస్తే గింజలు లేవు. ఏమయ్యాయో అని ఆలోచిస్తున్నా ఎలుకకు చినిగిన కవర్ ముక్కలతో పాటు కాకి ఈకలు కనిపించాయి. వెంటనే దానికి కాకి చేసిన కపట బుద్ధి తెలిసిపోయింది .

కాకి ముఖం చాటేసేసుకుని రెండు మూడు రోజుల దాకా కనిపించలేదు. చివరకు ఒక రోజు కాకి ఏమీ ఎరగనట్లు ఎలుక దగ్గరకు వచ్చి "" బాగా ఆకలేస్తుంది. దాచిపెట్టిన ధాన్యం గింజలు తిందాం పద అని...!" అన్నది.

దాని మాటలు విన్న ఎలుక చిరాకుతో " ఓ కాకి.! నీ నీచపు బుద్ధి ఇంకా పోలే... నీచులతో స్నేహం కూడదని మా తాత చెప్పినప్పటికీ.... నీతో స్నేహం చేశా. ఈరోజుతో నీకు నాకు చెల్లు. నీ ముఖం చూపించకు.... దూరంగా వెళ్ళిపో!" అనింది. ఇక కాకి చేసేది లేక కావ్ కావ్ మంటూ ఎగిరిపోయింది.

- కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# " అంగారక సంకట హర చతుర్థి"

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. సంకట హర చతుర్థి మంగళవారం నాడు వస్తే అంగారక సంకష్ట చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.

ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వా హ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిమ్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం. భవిష్య, నరసింహ పురాణాల ప్రకారం, ఒక సారి ఇంద్రుడు, గణేశ ఉపాసకుడైన భృషుండి అనే మహాముని ఆశ్రమం నుండి, విమానంపై ఇంద్రలోకానికి తిరిగి వెళుతూ, శూరసేన మహారాజు రాజ్యం మీదుగా వెళ్ళే సమయాన మహా పాపాత్ముడొకడు, విమానాన్ని చూసినంతనే విమానం నేలపై దిగి పోతుంది. తేజోవిరాజితమైన విమానాన్ని శూరసేనుడు చూడబోయి, ఇంద్రుడిదని తెలుసుకుని, ఆగి పోవడానికి కారణమడిగి ఇంద్రుని ద్వారా విని, మళ్ళీ లేచే ఉపాయం ఏదని అడుగుతాడు. ఆనాడు బహుళ పంచమి ఐనందున, గత దినం చతుర్థినాడు ఉపవసించిన భక్తులు ఉపవాస ఫలాన్ని దారబోస్తేనే, విమానం మళ్ళీ లేవగలదని ఇంద్రుడు వివరిస్తాడు. శూరసేనుని ఆజ్ఞానువర్తులైన సైనికులు రాజ్యమంతా వడబోసినా అట్టి భక్తులు దొరకనిస్థితిలో నిరాశకు లోనుకాగా, ఆసమయం లోనే మృతి చెందిన ఒక స్త్రీని గణపతి దూత తీసుకెళుతుండడం చూసి ఇదేమిటని సైనికులు అడుగుతారు. ఆమె గతదినం నిద్రలో ఉపవాసంతో ఉండి, రాత్రి చాలాసేపైనాక మెలకువ వచ్చి భోజనం చేసిందని, తెల్లవారి మృతి చెందినదని, అలాగే జీవితంలో



ఒకసారైనా సంకటహర చతుర్థి ఆచరిస్తే గణపతి లోక ప్రాప్తి లభించగలదని చెప్పారు. ఆమె శరీరాన్ని తమకు ఇవ్వాలని సైనికులు కోరగా, గణపతి దూత నిరాకరిస్తాడు. అదే సమయంలో ఆమె శరీరం నుండి వీచిన పెనుగాలి ఇంద్రుని విమానాన్ని స్పృశించినవెంటనే అది పైకి లేస్తుంది.

సంకట హర చతుర్థి ప్రత్యేకత

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి.
తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. కృష్ణపక్ష చవితి తిథి మంగళవారం తో కూడి వస్తే అంగారక చతుర్థి అంటారు.
సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకాదులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాలలోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం.

వినాయకుని అనుగ్రహ ప్రాప్తికై, కుజుడు చేసిన తపస్సు ఫలితంగా, మాఘ కృష్ణ చతుర్థి దినాన చంద్రోదయ వేళలో పది భుజాలు కలిగిన బాలుని రూపంలో ప్రత్యక్షమై ఆ నాడు మంగళవారం కనుక కుజుని పేరు మంగళుడని నామకరణం చేసి, అంగారక సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

**మండిపడుతున్న ప్రజలు,ప్రతిపక్షాలు**
**పెట్రో ధరలతో తీవ్ర ప్రభావం**
**ఉమ్మడిగా ఎదుర్కోవడంలో విపక్షాల విఫలం**

న్యూఢిల్లీ,ఏప్రిల్18 : పెట్రో ధరలతో ప్రజలే గాకుండా విపక్ష పార్టీలు, ఆయా రాష్ట్రాల నేతలు కూడా మండిపడుతున్నా..కేంద్రంలో కదలికరావడం లేదు. పెట్రో,గ్యాస్ ధరలతో రాష్ట్రాలపై కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా భారం పడనుంది. రవాణారంగ మరింత భారం కావడం, ఆర్టీసీ ఛార్జీలు పెరగడం ప్రజలకు మోయలేని భారంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ప్రజలను బతకలేకుండా చేస్తున్నాయి. దీంతో ప్రజల్లో ఆయా ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేక స్పష్టంగా కనిపిస్తోది. కరోనాను సమర్థంగా నిలువరించడంలోనూ కేంద్రం విఫలమైంది. కరోనా బాధితులను ఆదుకోవడంలోనూ కేంద్రం విఫలం అయ్యింది. అలాగే అనంతర పరిణామాల నేపథ్యంలో ఉద్యోగ ఉపాధి పూర్తిగా దెబ్బతింది. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా ప్రభుత్వం మొహం చాటేసింది. విపక్షాలను నిలదీయడం జాతీయ భద్రతను కాపాడడంలో, అంతర్జాతీయ సంబంధాల్లో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని దుయ్యబడుతున్నారు. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా.. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగిం చుకుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని గతంలో కెసిఆర్ పదేపదే ఆరోపించారు. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగిం చుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండి పడ్డారు. జీఎస్టీ పరిహారం ఇచ్చేది లేదని, కావాలంటే రాష్ట్రాలు అప్పులు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడంపై ఆర్థిక మంత్రి హరీష్ రావు కూడా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇందుకు వ్యూహం పన్నుతోంది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో ఇప్పుడు బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. తాజాగా వ్యవసాయ విధానంపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోటిఆర్ఎస్ కూడా జాతీయ వ్యవసాయ విధానం ప్రకటించాలని డిమాండ్ చేస్తోంది. సమాఖ్య స్ఫూర్తికి బిజెపి విఘాతం కలిగిస్తుందని విపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. విద్యుత్ మీటర్ల బిగింపును ఇప్పటికే వ్యతిరేకించిన టిఆర్ఎస్..దీనిపై ఘాటుగానే కేంద్రాన్ని తూర్పారబట్టింది. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళుతోంది. వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేలా కేంద్రం కుట్రలుచేస్తోందని మండిపడుతున్నారు. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతు ధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే విధానాల వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెడలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి...కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యాయని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్ధతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.

# వేడెక్కుతున్న ఎపి రాజకీయం

అమరావతి,ఏప్రిల్18 : ఎపిలో రాజకీయ వేడి సెగపుట్టిస్తోంది. ఓ వైపు చంద్రబాబు అప్పుడే ఎన్నికల రంగంలోకి దిగగా, వైకాపా కూడా ఎన్నిలే లక్ష్యంగా రాజకీయ కార్యాచరణతో సాగుతోంది. ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నట్లు ఎపిలో క్విడ్‌ప్రో జరుగుతుందని ప్రచారం సాగుతోంది. ప్రజలకు అప్పనంగా డబ్బులను పంచుతూ..వారిని ఓటు బ్యాంకుగాచూస్తున్నారు.
జనసేనాని పవన్ కళ్యాణ్ ఒకవైపు, లెఫ్ట్ పార్టీలు మరోవైపు ఇప్పటికే రంగంలోకి దిగాయి. ఇక వైకాపా టిడిపి లక్ష్యంగా ప్రత్యేక ఉద్యమ పోరాటాన్ని ఉధృతం చేయబోతోంది. దీంతో చంద్రబాబు లక్ష్యంగా వైకాపా పోరు ఉధృతం చేస్తతోంది. ఈ దశలో లెఫ్ట్ పార్టీలు కూడా అధికార పార్టీ లక్ష్యంగావిమర్శలు ఎక్కుపెడుతున్నాయి. అందరి లక్ష్యం ఇప్పుడు జగన్‌ను దింపడమే కావడంతో ఎవరు ఏ మేరకు రాణిస్తారన్నది ఎన్నికల తరవాత తేలనుంది. మోడీ, జగగన్ గత సార్వత్రిక ఎన్నికలో ఇచ్చిన హామీలు నమ్మి వారిని అందలమెక్కించిన ప్రజలకు నిరాశే మిగిల్చారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాత్రం తాము అధికారంలోకి రావడమే పరిష్కారం అని ప్రకటిస్తోంది. తమకే పరిస్తితులు అనుకూలంగా ఉన్నాయని, వైకాపాని ప్రజలు నమ్మడం లేదన్న ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. ప్రస్తుతం ఎపిలో ఉన్న సమస్యలు ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని తపిస్తున్న టిడిపికి సానుకూల పరిణామంగా మారనుంది. ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. ఈలోగా ప్రభుత్వంపై ఎంతో కొంత వ్యతిరేకత పెరుగుతుంది తప్ప తగ్గదు. ఈ లెక్కన చూసుకున్నా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో అనుకూల వాతావరణం ఉన్నట్లు అనుకోవడానికి లేదు. ప్రస్తుత పరిస్థితులను టిడిపి తనకు అనుకూలంగా ఏ మేరకు మార్చుకుంటుందో వేచిచూడడాల్సిందే. జగన్మోహహన్ రెడ్డి ప్రస్తుతం ఏపీలో చేపడుతున్న కార్యాక్రమాలు అంటే కూవలం నగదు పందేరం తప్ప మరోటి కానరావడం లేదు. మూడురాజధానుల పేరుతో ప్రజలను దగా చేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టినా అదే ఫలితాలు సహజంగా అసెంబ్లీలోనూ ప్రతిఫలిస్తాయి. కొన్ని మార్పులు ఉన్నా..జగన్‌కు ఎదురుగాలి అనే విషయం కనిపిస్తోంది. అభివృద్ధి పనులు జరగడం లేదని ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు రావడం లేదు. ఇవన్నీ జాగ్రత్తగా గమనిస్తున్న చంద్రబాబు ఆయన టీమ్ వైకాపాపై బురదజల్లి దానిని అడ్రస్ లేకుండా చేయాలని చూస్తున్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా పెద్ద హామీలు అమలు చేయడంలో వైకాపా విజయం సాధించలేకపోయింది. బిజెపితో సాహచర్యంలో కూడా పెద్దగా ఎపికి ఒరిగిందేమీ లేదు. మరో వైపు విశాఖ ఉక్కు దీక్షలు ఉధృతంగగా చేపట్టారు. వాస్తవానికి కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాల్సింది కేంద్రం. విభజన చట్టంలో కడప స్టీల్ ప్లాంట్ అంశం ఉంది. వెనకబడిన కడప జిల్లా ప్రాజెక్టు కోసం ఎందుకు కేంద్రంపై ఒత్తిడి చేయలేదని ఇప్పుడు విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం నూతన రాజకీయ ప్రత్యామ్నాయ ఏర్పాటుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడి వేదికగా కసరత్తు చేస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు జగన్ విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు, ప్రజా సంక్షేమ కల్పనకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ కార్యక్రమం ముందడుగుగా సాగనున్నారు. అమరావతి నిర్మాణం త్రీడీలో చూపి మోసం చేపించారని వైకాపా నేతలు మండిపడుతున్నారు. మొత్తంగా ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలతో రాజకీయం వేడెక్కిస్తున్నారు.

జీవితమే పరమావధిగా సేవ చేసే

# కరెంట్ గంగారెడ్డి ఆత్మకథ ఆవిష్కరణ

హైదరాబాద్ ఏప్రిల్ 18(ప్రజా మంటలు) :తన 75 ఏళ్ల జీవితంలో 60 ఏళ్లు ప్రజా జీవితంలో, సమాజ నిర్మాణంలో గడిపిన ఎల్లాల గంగారెడ్డి, తన ఉద్యోగరీత్యా విద్యుత్ సంస్థలో పనిచ్చిశయినందున ఆయన మొదటినుంది "కరెంట్ గంగారెడ్డి"గా పేరూపొందాడు. ఆయన జీవితంలో తాను పని చేసిన నిర్మల్ నుండి హైదరాబాద్ వరకు విద్యుత్ సౌకర్యం లేని అనేక గ్రామాలలో విద్యుత్ వెలుగులు తెప్పించి కరెంట్ గంగారెడ్డి అనే పేరును సార్థకం చేసుకొన్నారు.





జగిత్యాల జిల్లాలో ని మండల కేంద్రంలో జన్మించిన గంగారెడ్డి, కోరుట్లలో ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం చేసి, నిజామాబాద్ లో పాలటెక్నిక్ డిప్లొమా పూర్తి చసే, విద్యుత్ సంస్థలో, నిర్మల్ లో చేరాడు. జగిత్యాల, మెటుపల్లి, కోరుట్ల ప్రాంతాలలోనీ అనేక మందలలో పనిచేసిన గంగారెడ్డి, జగిత్యాల లో 132 కె. వి సబ్ స్టేషన్ నిర్మాణమే కాకుండా పదుల సంఖ్యలో 33 కె. వి సబ్ స్టేషన్ లను నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారు. ఈయన సహచరుడు, కవి, విశ్లేషకుడు నిజాం వెంకటేశం అధ్యక్షతన "కరెంట్ గంగారెడ్డి %--%కథలాపూర్ ముద్దుబిడ్డ"అనే ఆయన ఆత్మకథను కొత్తపేటలోని మార్గదర్శి కాలనీ, సీనియర్ సిటిజన్స్ వెలఫేర్ భవనంలో ఆవిష్కరించారు.

ఈ పుస్తకావిష్కరాణలో ఆయన జీవితమే కాకుండా, ఆనాటి సామాజిక, రాజకీయ పరిస్థితులను కళ్ళకు కాయట్టినట్లు చెప్పారు. గంగారెడ్డి అనుభవాలను ప్రముఖ జర్నలిస్ట్ కరీం అక్షరాబద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెనషర్స్ సంఘం కార్యదర్శి జి.దేవేందర్ రెడ్డి, ప్రజా మంటలు సంపాదకులు సిహెచ్ వి ప్రభాకర్ రావు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి బి. మధుసూదన్,బి. పద్మారెడ్డి పీవీటి ఛైర్మన్ భారతం పురుషోత్తమ, గోపాల్ రెడ్డిలు గంగారెడ్డి కాలనీ ఆభివృద్ధిలో చేసిన సేవలు ప్రశంసించారు. కుటుంభ సభ్యులు కూతురు డా. జయప్రద, కుమారుడు డా. జైభారత రెడ్డి, కోడలు స్వప్న, నిజాం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తానని అన్నానా

### అనవసరంగా మంత్రులు నోరు పారేసుకుంటారా గవర్నర్ తమిళసై వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్18: తాను టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తానని అనలేదని.. తన వ్యాఖ్యలను తప్పుగా వక్రీ కరించారని గవర్నర్ తమిళిసై అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గురించి గవర్నర్ ఏమన్నారంటే.. ఇతర రాష్ట్రాల్లో గవర్నర్‌తో విభేదించినా, రాజ్‌భవన్‌ను గౌరవిస్తున్నారు. నేను గవర్నర్‌గా మాత్రమే పనిచేస్తున్నా. నాకు రాజకీయం చేయాల్సిన అవసరం లేదు.



రాజకీయం చేస్తున్నానని అనవసరంగా విమర్శిస్తున్నారు. ఆధారాలు లేకుండా విమర్శలా..? మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టారాజ్యంగా విమర్శిస్తున్నారని అన్నారు. పాత వీడియోలతో సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. నేను ప్రజల సమస్యలను పరిష్కరించటం తప్పా? ప్రజలను కలిస్తే తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఏ పదవిలో ఉన్నా, ప్రజలకు సేవ చేయుటం నా లక్ష్యం. ప్రొటోకాల్ ఉల్లంఘనపై కేంద్రం తన పని తాను చేసుకుపోతోంది. గిరిజనుల మంచి కోసం వాళ్ల ప్రాంతాల్లో పర్యటిస్తున్నా. ఇన్విటేషన్లను పొలిటికల్‌గా చూడొద్దు' అని గవర్నర్ తమిళిసై వ్యాఖ్యానించారు.

## మరో దారుణం వెలుగులోకి

### యువతిపై సామూహిక అత్యాచారం

సూర్యాపేట,ఏప్రిల్18: మహిళలపై లైంగిక దాడులు తీవ్రంగా కలవరపరుస్తున్న వేళ రాష్ట్రంలో మరో దారుణం వెలుగులోకి వచ్చింది. కోదాడలో ఓ యువతిపై ఇద్దరు వ్యక్తులు మూడు రోజులుగా సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన బయటపడింది. యువతిని ఆటోలో తీసుకువెళ్లిన నిందితులు కూల్ డ్రింక్ బాటిల్‌లో మత్తు మందు కలిపి తాగిపించారు. అనంతరం తీవ్రంగా కొట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు. మత్తు నుంచి తేరుకున్న యువతి వెంటనే బంధువులకు సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వైద్య నిమిత్తం బాధిత యువతిని సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణంపై కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసుల నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని వెల్లడించారు. నిందితుల్లో ఒకరు టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ కొడుకని తెలిసింది. కాగా ఈ ఘటనకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## ఆమ్వేకు ఈడి షాక్

### ఆస్తుల అటాచ్.. బ్యాంక్ అకౌంట్ సీజ్

హైదరాబాద్,ఏప్రిల్18: మల్టీలెవల్ మార్కెటింగ్ సంస్థ ఆమ్‌వేకు ఈడీ షాక్ ఇచ్చింది. రూ.757 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఆస్తులతో పాటు ఫ్యాక్టరీలకు సంబంధించిన స్థలాలను కూడా సీజ్ చేసింది. రూ.411 కోట్ల ఆస్తులు, రూ.345 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్ ఫ్రీజ్ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆమ్‌వే సంస్థ 36 అకౌంట్లను ఈడీ ఫ్రీజ్ చేసింది. ఆమ్‌వే రూ.27,562 కోట్ల వ్యాపారం చేసినట్లు ఈడీ పేర్కొంది. కమిషన్ రూపంలో రూ.7,588 కోట్ల చెల్లింపులు జరిగినట్లు వెల్లడించారు. అమెరికా, ఇండియాలో ఉన్న మెంబర్స్‌కు చెల్లింపులు చేసినట్లు గుర్తించారు. అమెరికాకు చెందిన బ్రిట్ వరల్డ్‌వైడ్, నెట్‌వర్క్ 21లో ఆమ్‌వే షేర్లు గుర్తించారు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఆమ్‌వేపై మొదటిసారి సీఐడీ విచారణ జరిపింది. ఆమ్‌వే సీఈవోను కూడా తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు.

దేశంలో మళ్లీ పెరుగుతున్న

# కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

సాగుతోంది. ఆదివారం 2,66,459 మందికి టీకాలు అందించారు. దీంతో ఇప్పటివరకు పంపిణీ చేసిన డోసుల సంఖ్య 1,86,54,94,355కు చేరింది. మరో 2,61,440 కరోనా టెస్టులు నిర్వహించారు. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా 452,803 కొత్త కేసులు నమోదయ్యాయి. మహమ్మారి ధాటికి 1,185 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ కొరియా, జర్మనీ, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్, దేశాల్లో కొవిడ్ ఉద్ధృతి తీవ్రంగా ఉంది. దక్షిణ కొరియాలో తాజాగా 93,001 కరోనా కేసులు నమోదయ్యాయి. 203 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫ్రాన్స్‌లో తాజాగా 86,650 మంది వైరస్ సోకింది. మరో 35 మంది ప్రాణాలు కోల్పో యారు. జర్మనీలో 26,716 కొవిడ్ కేసులు వెలుగుచూశాయి. 14 మంది మృతిచెందారు. ఆస్ట్రేలియాలో 33,193 కరోనా కేసులు బయటపడ్డాయి. 15 మంది వైరస్‌కు బలయ్యారు. ఇటలీలో 51,993 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. 85 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోని షాంఘై నగరంలో కొవిడ్ మహమ్మారితో ముగ్గురు మరణించారు.లాక్‌డౌన్ విధించిన షాంఘై నగరంలో 22,000 కరోనా కేసులు




నమోదయ్యాయి.షాంఘై నగరంలో మిలియన్ల మంది ప్రజలు కరోనా వ్యాప్తి భయంతో ఇళ్లకే పరిమితం కావడంతో ఉత్పత్తికి అంతరాయం కలిగింది. లాక్‌డౌన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి షాంఘైలో కొవిడ్ -19 మహమ్మారితో ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు చైనా సోమవారం నివేదించింది.మరణించిన వారిలో ఒక వృద్ధుడు, ఇద్దరు మహిళలున్నారు. వీరు కొవిడ్ టీకాలు వేయించుకోలేదని షాంఘై నగర ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. కరోనా మృతులు డయాబెటీస్, అధిక రక్తపోటు, హృద్రోగాలతో బాధపడుతూ మరణించారని షాంఘై మున్సిపల్ హెల్త్ కమిషన్ అధికారులు చెప్పారు.లాక్ డౌన్ విధించినా కరోనా మరణాలు సంభవించడంతో షాంఘై హెల్త్ కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది.

# బలంగా టీఆర్ఎస్ వ్యతిరేక గాలి

### రాహుల్ సభకోసం కార్యకర్తలను సన్నద్ధం పొత్తులకు అవకాశం లేదన్న షబ్బీర్ అలీ

కామారెడ్డి,ఏప్రిల్18: వచ్చే ఎన్నికల్లో తాము టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేత, మాజీమంత్రిషబ్బీర్ అలీ చేశారు. టిఆర్ఎస్‌కు వ్యతిరేక గాలి వీస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ దూసుకుపోవడం ఖాయమని అన్నారు. వచ్చే నెలలో రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిస్తున్న సందర్భంగా భారీగా జనసమీకరన చేస్తామని అన్నారు. టీఆర్ఎస్‌తో పొత్తుల విషయంలో వస్తున్న వార్తలపై ఇప్పటికే పార్టీ ఇన్‌ఛార్జ్ మాణిగంఠాకూకూర్ స్పందించారు. పొత్తు విషయంలో వస్తున్న వార్తలు పూర్తిగా తప్పుడు ప్రచారమని ఆయన చెప్పారు. టీఆర్ఎస్, బీజేపీపై పోరులో తమ వైఖరి మారదని స్పష్టం చేశారు. ఆ రెండు పార్టీల నుంచి తెలంగాణను రక్షించేందుకు తాము కృషి చేస్తామని మాణిగం ఠాకూర్చేసన ప్రకటనను గగుర్తు చేశారు. మే 6న వరంగల్‌లో తలపెట్టిన ర్యాలీకి సన్నద్ధమవుదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆ ర్యాలీలో తమ పార్టీ వైఖరి స్పష్టం చేస్తామని వెల్లడించారు. ఇదిలావుంటే పికె సలహాలతో కాంగ్రెస్ మళ్లీ సన్నద్ధం అవుతోంది. ఇదే సమయంలో కెసిఆర్ కూడా పికె సలహాలతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కుదురుతుందన్న వార్తలు వస్తున్నాయి. ఇకపోతే జాతీయ పార్టీ పెడతానని అప్పట్లోనే కెసిఆర్ వెల్లడించారు. చెన్నై వెళ్లి స్టాలిన్, కోల్‌కతా వెళ్లి మమతా బెనర్జీ వంటి వారితో మంతనాలు కూడా జరిపారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తే ఉప ప్రధాని పదవి కోరాలంటూ యోచనలు సాగాయని అప్పట్లో పార్టీ వర్గాల్లో ప్రచారం జరిగింది. కేసీఆర్ ప్రధాని అయితే తప్పేంటి అంటూ ఆయన తనయ కవిత సహా టీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేశారు. కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళతారనే ప్రచారమూ నేటికీ జరుగుతోంది. అయితే, కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో పూర్తి మెజారిటీ ఉన్న ప్రభుత్వం కావడంతో కేసీఆర్ అడుగులు ముందుకు పడలేదు. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రులు మండిపడుతున్నారు. మమతా బెనర్జీ మళ్లీ



కాలుదువ్వుతున్నా అందుకు తగ్గ పరిస్థితులు లేవు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. ఈ క్రమంలో సోనియాతో పికె భేటీ కావడం, ఆయన కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం సాగింది. దీంతో టిఆర్ఎస్ భవిష్యత్‌లో కాంగ్రెస్‌తో కలసి నడుస్తుందన్న ఊహాగానాలు చెలరేగాయి.

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

### మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు

ఆదిలాబాద్,ఏప్రిల్18: మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్‌లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉ ష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్‌పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ‑భానుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. . పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు.



రావాలను కునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్ ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగనుంది.

## ఏరియా ఆస్పత్రిలో 36 పడకల భవనం

**అందుబాటులోకి కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రారంభించిన మంత్రులు సత్యవతి, ఎర్రబెల్లి**

మహబూబాబాద్,ఏప్రిల్18: జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో 70 లక్షల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్, కొవిడ్ రోగుల చికిత్స కోసం నిర్మించిన అత్యాధునిక 36 పడకల భవనాన్ని మంత్రులు సత్యవతి రాథోడ్ ,ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో కూడా హైదరాబాద్‌లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్యం కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీలు వచ్చాయి. ఏరియా హాస్పిటల్‌ను జిల్లా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసుకున్నామని మంత్రి తెలిపారు. వెనుకబడిన ప్రాంతంలో వైద్య సౌకర్యాలు కల్పించిన స్వచ్ఛంద సంస్థలను మంత్రి అభినందించారు. ఇలాంటి గిరిజన ప్రాంతాల్లో సేవ చేయడం వల్ల గొప్ప గుర్తింపు వస్తుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. జిల్లాలో ఉ న్న అందరూ ఆలోచించాలి. ఏడేళ్ల కింద ఈ ప్రాంతం ఎలా ఉండేది. ఇపుడు ఎలా ఉందని చూడాలన్నారు. గతంలో ఇక్కడ తాగునీటి, సాగునీటి, కరెంట్ కష్టాలు ఉండేవి. ఇపుడు ఈ ప్రాంతం సస్య శ్యామలం అయిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా బాగా పని చేసి ప్రభుత్వ హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాలోతు కవిత, జెడ్పీ చైర్ పర్సన్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఇదిలావుంటే జిల్లాలోని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ కె.శశాంకతో కలిసి ప్రారంభించారు. ఆరోగ్య మేళాలో ఏర్పాటు చేసిన 11 స్టాల్స్ ను సందర్శించి అందిస్తున్న వైద్య వివరాలు, వాటి ప్రత్యేకతలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని మంత్రి వైద్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆజాది కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



కొడిమ్యాలలో నిర్మాణంలో ఉన్న ఇందూర్ పోచమ్మ గుడికి కీ.శే. ముమ్మాడి రాజనర్సయ్య జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు ముమ్మాడి రాజేందర్ రాజు - సరస్వతి దంపతుల కుటుంబ సభ్యులచే రూ. 5.116 విరాళం

# కరెంట్ షాక్‌తో యువరైతు స్వామి మృతి

## కుటుంబాన్ని పరామర్శించిన సింగిల్విండో చైర్మన్


**కొడిమ్యాల ఏప్రిల్ 18 (ప్రజా మంటలు):** కొడిమ్యాల మండలం లోని బొల్లెంచెరువు గ్రామానికి చెందిన యువరైతు దండవేణి స్వామి (24) కరెంట్ షాక్ తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా చొప్పదండి ఏమ్మేల్యే సుంకే రవిశంకర్ సహకారంతో మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సింగిల్విండో చైర్మన్ మేనేని రాజా నర్సింగ రావు అన్నారు. గ్రామ సర్పంచ్ సామంతుల ప్రభాకర్ తో పాటు తెరాస పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు పర్లపల్లి ప్రభుదాస్ యూత్ రాష్ట్ర నాయకులు గాజుల నరేష్ గౌడ్, ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్, అనుమాండ్ల అజయ్ రెడ్డి, మీడియా సెల్ మండలాధ్యక్షులు గుండు రాజ్ కుమార్, ప్యాక్స్ డైరెక్టర్ మహంకాళి గంగయ్య, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రసమయి సమక్షంలో టీఆఎఎస్‌లో చేరికలు

**మానకొండూర్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మరియు మానకొండూర్ శాసనసభ్యుడు డా. రసమయి బాలకిషన్ సమక్షంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరిన తిమ్మాపూర్ మండలం రామకృష్ణ



కాలనీకి చెందిన బీజేపీ మరియు కాంగ్రేస్ పార్టీకి చెందిన 25 మంది కార్యకర్తలు. దళితుల అభివృద్ధి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దళితుల పట్ల చూపిస్తున్న ఆదరణకు ఆకర్షితులై టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. సర్పంచ్ రావుల రమేష్ తెరాస కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం, కూల్చివేత

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. మున్సిపాలిటీ పరిధిలో గల కోనరావు పేట రోడ్, ఏకీన్ పూర్ గ్రామ శివారులో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను సోమవారం



మున్సిపల్ అధికారులు పోలీస్ బందోబస్తుతో కూల్చీవేతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు, రమ్య లు మాట్లాడుతూ.... అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వి. బి. శ్రీనివాస్ రావు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఆర్.రమ్య, పోలిస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపు చర్యలకు పాల్పడుతోంది

**మల్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** ప్రజా సంగ్రామ యాత్ర 5వ రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం వేముల గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చెయ్యడం అవివేకమని, ఇలాంటి దాడులకు పాల్పడితే ఎదురు దాడులు చేయడానికి బిజెపి కార్యకర్తలు ఎక్కడపడితే అక్కడ రెడీగా ఉన్నారని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యాత్రలు చేసుకునే ప్రజలు బాధలు తెలుసుకోవడానికి కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపు చర్యలకు పాల్పడుతోంది. ఇంత జరిగినా కానీ పోలీస్ వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లు చూడడం విడ్డూరమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, పట్టణ అధ్యక్షుడు జనగాం రాములు, ఐటి సెల్ అధ్యక్షుడు యాగండ్ల సాయితేజ, కరబూజ చక్రంగౌడ్, నీలం రవి పాల్గొన్నారు.




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్ లోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పోటీ పరీక్షలకు గ్రూప్ 1,2,3,4 కు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. హన్మకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డా. సుదీర్ కుమార్.

# కొనుగోళ్ల నిర్వహణలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి : ఏ.పి.ఎం నరహరి

**కథలాపూర్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** వరిధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని ఏ. పి.ఎం నరహరి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో సెర్ఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలకు ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. యాసంగి 2021-22 వరి దాన్యం కొనుగోళ్ల పై ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూ కొనుగోళ్లు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు (వి.ఓ.ఏ లు) విధిగా సెంటర్ల వద్ద టెంట్, త్రాగునీరు, కుర్చీలు, తాత్కాలిక టాయిలెట్లు, సీనియార్టీ రిజిస్టర్, తేమశాతం రిజిస్టర్, టార్పాలిన్‌లు, తేమ శాతం కొలిచే పరికరం, ప్యాడి క్లీనర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతు సెంటర్లకు తెచ్చిన ధాన్యాన్ని నిర్వాహకులు సీనియారిటీ ప్రకారం కొనుగోలు చేయాలని, రైతులు తమ పట్టాదారు పాస్ బుక్, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కాపీల జిరాక్స్ విధిగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి మధ్య దళారుల ప్రమేయం లేకుండా డబ్బులను రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తామన్నారు.

రోజువారీ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు అదే రోజు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని నిర్వహకులను ఆదేశించారు. తప్పుడు ట్రాక్‌షీట్లను సృష్టిస్తే కకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరి దాన్యం కొనుగోలులో సెంటర్ ఇంచార్జి లు ముఖ్య పాత్ర వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ మండల సమాఖ్య సిబ్బంది అధికారులు, అన్ని గ్రామాల వి.ఓ.లు, వి.ఓఏలు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల హక్కులను గౌరవించాలి

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** వయో వృద్ధులను గౌరవించాలని, వారి హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయో




వృద్ధుల సంక్షేమం శాఖ అధికారిణి ఆధ్వర్యంలో వయో వృద్ధులు సంరక్షణ చట్టం -2007, వికలాంగుల చట్టం-2016 లకు సంబందించిన పుస్తకాలు,వయోవృద్ధులు సహాయ కేంద్రం 14567, వికలాంగుల సహాయ కేంద్రం 1800-572-8980 లకు సంబంధిత క్యాలెండర్ లను జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల వయో వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు సమీక్షించడం, వారి నుండి వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు దైవంతో సమానమని, వారిని ఈ వయసులో జాగ్రత్తగా కాపాడు కోవడం కుటుంబ సభ్యుల బాధ్యత అని, వారి హక్కులకు భంగం కలిగించినా, వారి సంరక్షణ పట్ల అశ్రద్ధ కనబరి చినా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. కమిటీలో ఉన్న అన్ని శాఖలు వారి సమస్యల కోసం సమన్వయంతో పనిచేయాలని, వారి ఆస్తులు, కోర్టు కేసుల ఉత్తర్వుల అమలుకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు వయోవృద్ధుల వివరాలను పరిశీలించాలని, వారిలో నిస్సహాయంగా, దీనస్థితిలో ఉన్న వాళ్లను ప్రత్యేకంగా పరిగణించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. చట్ట ప్రకారం వారికున్న హక్కులు వారి కుటుంబ సభ్యులకు తెలిసేలా అవగాహన కల్పించేల చర్యలు తీసుకోవాలని సంబంధిత మహిళా, శిశు, వికలాం గుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ అధికారిణిని ఆదేశించారు. అలాగే సహాయ కేంద్రాల ఫోన్ నెంబర్ లు 14567, 1800-572-8980 మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో పని చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, భాస్కర్ రావు, మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జయంతి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో

# హీర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం

**కరీంనగర్, ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** పవిత్ర రంజాన్ మాసంలో సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యులు కావాలని హిర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ, మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి




పిలుపు నిచ్చారు. కరీంనగర్ పట్టణంలోని 18వ డివిజన్ రేకుర్తిలోని మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ లో కరీంనగర్ నగరంలోని, ఉమ్మడి జిల్లాలోని అనాథలకు, వితంతువులకు, నిరుపేదలతో పాటు కరీంనగర్ పట్టణ, ఉమ్మడి జిల్లాలోని మస్జిద్ లలో పనిచేస్తున్న 120 మంది ఇమామ్, మౌజ్జన్ లకు 2వేల విలువ చేసే బియ్యం, వంట సామగ్రితో పాటు ఇమామ్‌ల సమస్త కుటుంబ సభ్యులం దరికీ పండుగ దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ.... గత 10 సంవత్సరాలుగా హీర ఫౌండేషన్ మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి వేదికగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం 1000కి పైగా పేద కుటుంబాల్లో బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, బక్రీద్ మాసంలో సైతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో విరివిగా దాతలు విరాళాలు అందించి, హీర ఫౌండేషన్ కు తోడ్పాటు నందించాలని, ప్రతి ఒక్కరూ హీర ఫౌండేషన్ లో భాగస్వాములు కావాలని ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి, కరీంనగర్ పట్టణ ముస్లింలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హాఫిజ్ షేక్ అహ్మద్ నియాజీ, కలీం షరీఫ్, హాఫిజ్ ఫరీదుద్దిన్ నియాజీ, హాఫిజ్ ఇమ్రాన్, మౌలాన జుబేర్ పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసం - సేవాభారతి అందిస్తున్న

# సేవలు ప్రశంసనీయం : జిల్లా కలెక్టర్ జి. రవి

**జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** జిల్లాలో శ్రీ వాల్మీకి ఆవాసం- సేవా భారతి అందిస్తున్న సేవలు ప్రశంసనీయ మని జిల్లా కలెక్టర్ రవి అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో



కలిసి ధరూర్ క్యాంప్‌లో ఉన్న శ్రీ వాల్మీకి ఆవాసం సేవాభారతి కలెక్టర్ సందర్శించారు. సేవ హే పరమ ధర్మం అనే నినాదంతో 30 సంవత్సరాలుగా పేద పిల్లలకు నాణ్యమైన విద్య భోజన వసతి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. సేవా భారతి ఆవరణలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం పిల్లలకు ఏర్పాటు చేశారని, విద్యతో పాటు పిల్లలకు మంచి సంస్కారం క్రమశిక్షణ నేర్పిస్తున్నారు అని కలెక్టర్ అభినందించారు. విద్యపై ఆరోగ్యంతో ఉన్న పేద విద్యార్థులను సేకరించి వారికి మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడంలో కృషి చేస్తున్నందుకు కలెక్టర్ ప్రశంసించారు. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం అధిక సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజన వసతి సౌకర్యాలు కల్పించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, మంచి సమాజం నిర్మాణం అవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సేవాభారతి లో ప్రస్తుతం 43 మంది విద్యార్థులు ఉన్నారని వీరికి విద్యతో పాటు మంచి సంస్కారం క్రమశిక్షణ నిర్మిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సేవా భారతి చేస్తున్న మంచి కార్యక్రమాల పోలీసులు సైతం ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. వేసవికాలంలో విద్యార్థులు ఆహ్లాదకరంగా సమయం గడిపేందుకు వీలుగా ఇండోర్ ఆటవస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లత శ్రీ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత తో సేవా తత్వం తో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం సేవాభారతి నిర్వాహకులను, సహకరిస్తున్న దాతలను ఆమె ప్రశంసించారు. అనంతరం సేవ భారతి కార్యదర్శి మాట్లాడుతూ....1992 లో 8 మంది విద్యార్థులతో వాల్మీకి ఆవాసం ప్రారంభించామని, ప్రస్తుతం 43 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వాల్మీకి ఆవాసం లో 30 సంవత్సరాలుగా నాణ్యమైన విద్య భోజన వసతి సౌకర్యాలు, మంచి క్రమశిక్షణ ,సమయపాలన, పాజిటివ్ యాటిట్యూడ్ పిల్లలకు అందించడం వల్ల, వాల్మీకి ఆవాసం నుంచి డాక్టర్లు , సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వంటి ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన తెలిపారు.

కులాలతో సంబంధం లేకుండా విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి లో ఉన్న విద్యార్థులకు కలెక్టర్ ఆట వస్తువులు పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఆవరణలో మొక్కలు నాటారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట రెడ్డి, జిల్లా అధికారులు వాల్మీకి సేవా భారతి అధ్యక్షులు పురుషోత్తం, సహాయ కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి శ్రీనివాసరావు సంబంధిత అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణం 33 వ డివిజన్ అయ్యప్ప గుడి దగ్గర చలివేంద్రంను ప్రారంభించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కాలనీవాసులు





వైయస్సార్ టి.పి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా సంగాల యార్మియా

?

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు గజరాజు..

**చిగురుమామిడి ఏప్రిల్ 18 ( ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బొమ్మనపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు గజరాజు



డాక్టర్ ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర కు హుస్నాబాద్ నియోజకవర్గంలో చిగురుమామిడి మండలం పరిధిలోని బొమ్మనపల్లి గ్రామం నుంచి సంఘీభావ యాత్ర చిగురుమామిడి మండల అధ్యక్షులు బోయిని బాబు ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ముఖ్య అతిధి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేగల వెంకటేష్, విశిష్ట అధితులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఆర్ మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దోళ్ల శ్రీనివాస్, కార్యదర్శి పెండ్యాల బాబు, నియోజకవర్గ మహిళ కన్వీనర్ పులి నీరజ, నియోజకవర్గ అధ్యక్షుడు ఎనగందుల శంకర్, ఉపాధ్యక్షులు నడిగొట్టు నరేష్, కోశాధికారి నిలిగొండ బిక్షపతి, చిగురుమామిడి మండల సంపత్, శ్రావణ్, సతీష్, శ్రీను, మహేష్, వివిధ శాఖల్లో ఉన్న నాయకులు 30 మందికి పైగా పాల్గొన్నారు.



కరీంనగర్లోని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో ప్యూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిచెన్, క్రీడా వస్తువులను పంపిణీ చేసి విద్యార్థుల సౌకర్యాలు అడిగి తెలుసుకున్న బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి రావు, టిఆర్ఎస్ నాయకులు చల్ల హరిశంకర్ మరియు ఉపాధ్యాయులు ప్యూర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు



ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వర్షకొండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్లు పంపిణీ మరియు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల ఫారం ఎంపీటీసీ అధ్యక్షుడు పొన్నికంటి చిన్న వెంకటి, అంగన్వాడీ టీచర్లు, నీలిమ, త్రివేణి

కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్



# ఆరోగ్యమేళను ప్రారంభించిన చీఫ్ విప్, ఎమ్మెల్యే

**భీమదేవరపల్లి ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా కేంద్రంలోని టి.టి.డి కళ్యాణమండపంలో నిర్వహించిన వైద్యమేళాలో ములుకనూర్



హెూమియో ఆసుపత్రి డా. గీతారెడ్డి పాల్గొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరోగ్యమేళా హెల్త్ క్యాంపుని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి.గోపి, మేయర్ గుండు సుధారాణీ, ఆదనపు కలెక్టర్, వైద్య అధికారులు పాల్గొన్నారు.



## కొట్టె శ్రీలత రాసిన "హృదయోదయం" పుస్తకావిష్కరణ

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చౌడారం కస్తూరిభా బాలికల విద్యాలయం, తెలుగు అధ్యాపకురాలు కొట్టె శ్రీలత (హృదయస్పందన) కలం నుండి జాలువారిన కవితల పుస్తకం "హృదయోదయం" హైద్రాబాద్ లో ఆవిష్కరించారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాహితీ దిగ్గజాల సమక్షంలో తపస్వి మనోహరం అంతర్జాల సాహిత్య పత్రిక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో చక్కని సాహిత్య వాతావరణంలో ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, రచయిత, సాహిత్య విమర్శకులు ఏనుగు నర్సింహారెడ్డి, డా. శ్రీనివాస రావు, మనోహరం వ్యవస్థాపకులు నిమ్మగడ్డ కార్తీక్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. శ్రీలత పుస్తకం ఆవిష్కరణ కావడం పట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్ చిలుమోజు సాయికిరణ్, అయిలా సోమనర్సింహచారి, వుప్పుల వసంత, లగిశెట్టి ప్రభాకర్, తొలుపునూరి రామచంద్రం, బుదారపు లావణ్య హర్షం వ్యక్తం చేశారు.

## పార్కు అభివృద్ధి, రోడ్డు డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల రోటరీ మున్సిపల్ పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పనుల్లో అలసత్వంపై అధికారులను కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పక్షం రోజుల్లో మళ్ళీ పార్కు పరిశీలనకు వస్తానని



లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. అనంతరం రోడ్డు డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

### ఏప్రిల్ 21న హుస్నాబాద్ 'నూతన ప్రెస్ క్లబ్' ప్రారంభోత్సవం

**హుస్నాబాద్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** ఈ నెల 21 తేదిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేతుల మీదుగా హుస్నాబాద్ 'నూతన ప్రెస్ క్లబ్' ప్రారంభోత్సవం అధికారికంగా చేయనున్నట్లు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్



ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బి.హనుమంత్ మాట్లాడుతూ.... ఈ ప్రారంభోత్సవానికి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ మిత్రులు అధికసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.డి ఆదిల్ (జనంసాక్షి), ఉపాధ్యక్షులు ఎం.ఎస్. షరీఫ్ (హిందూ టీవీ), నర్సింగ్ (జనజాగృతి), రవీందర్( టీ.జీ 24), రామకృష్ణ (ప్రజామంటలు), యాదగిరి (తెలంగాణ వాణి) తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ టెట్ దరఖాస్తు గడువు పెంచాలి

**- ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి**

**కరీంనగర్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా టెట్ దరఖాస్తు మరొక ఛాన్స్ ఇవ్వాలి అని భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ, డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ డివైఎఫ్ఐ కరీంనగర్ కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శనిగరపు రజినీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దరవత్ నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము టీఎస్ టెట్ దరఖాస్తు గడువు కేవలము 18 రోజులు మాత్రమే




ఇచ్చారు. కేవలం ఆరు లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. మండల లో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సెంటర్లలో సర్వరు టెక్నికల్ సమస్యల వల్ల దరఖాస్తు చేసుకోలేదు. అలానే తప్పుల సవరణకు ఎడిట్ ఆప్షన్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిఎస్ టెట్ అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, శివ, డివైఎఫ్ఐ నాయకులు సునీల్, రాకెష్, రఘు, శివకుమార్, పాల్గొన్నారు.

### తుమ్మల చెరువు కట్టను నిర్మాణం వెంటనే చేపట్టాలి

**బీజేపీ నిరసన, ఎంఆర్ఓకు వినతి పత్రం**

**సైదాపూర్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల కేంద్రములోని తుమ్మల చెరువు కట్ట తెగిపోయి తొమ్మిది నెలలు గడచినప్పటికి ఇంత వరకు మరమ్మాత్తు చేయకపోవడం చేతగాని ప్రభుత్వం ఈ కట్ట తెగిపోవడం వలన నాలుగు గ్రామ పంచాయితీలకు మండల కేంద్రానికి రాకపోకలు ఇబ్బందిగా వుందని వెంటనే అధికారులు స్థానిక ఏమ్మెల్యే స్పందించి నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎంపీటీసీ జంపాల సంతోష్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి. ఆగ్రహం వ్యక్తం చేసారు లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో దీక్షలు చేపడుతమని అన్నారు. అనంతరం చెరువు కట్టనుండి పాదయాత్ర తో వెళ్లి స్థానిక ఎంఆర్ఓ కు వినతి పత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల రమణ రెడ్డి, ఎంపీటీసీ జెల్లా మల్లేశం, కొంద మల్లయ్య, పొన్నం మాలతి తిరుపతి, రమ్య శృతి అశోక్, గాజుల రమేష్, కొలే చిరంజీవి , అశోక్, శ్రీనివాస్, రాములు,



శ్రీనివాస్,జితేందర్ రెడ్డి , అశోక రెడ్డి,వీరన్న, భరద్వాజ్, రవి, అరవింద్, పవన్, మణికంఠ, సాయి కుమార్, కిరణ్,రాజు, నవనీత్,అనిల్, గణేష్, సంపత్ రెడ్డి, రాజ్ కుమార్, తిరుపతి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కన్వీనర్ కొలే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మందహెచ్చుల వారికి ప్రభుత్వం ప్రోత్సాహం ఏది?

**చిల్పూర్, తరిగొప్పుల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** కనుమరుగవుతున్న మందహెచ్చులు. యాదవవులను మందహెచ్చుల వారు ఊరు ఊరు తిరుగుతూ యాదవ్ ల కుటుంబలలో చనిపోయిన వారి ఇంటీ దగ్గర బొమ్మలు తీసుకుంటూ చావు కథలు చెప్పుకుంటూ త్యాగం అడుగుకుంటూ యాదవ్ ల కుల ధైవ దేవుళు ఐలోని మల్లన్న, కొమరెల్లి మల్లన్న ఇలా ఎన్నో దేవుళ్ల పరిపాలన



వారియొక్క చరిత్ర పరిపాలన కథలు చెప్పుకుంటూ ప్రజలను ఎంతో అనందపరిచేవారు. కాని ఈరోజులలో వారు చెప్పే కథలు వినడానికి అద్దంకిగా ఇంట్లో టీవీలు. చేతులో సెల్ ఫోన్ లు వచ్చి భార్య అంటే భర్తలకు విలువలు లేవు భర్త అంటే భార్యలకు విలువలు లేవు టీవీలు సెల్ ఫోన్ చూసీ పిల్లలు పెద్దలు చెడు అలవాట్లుకు పాల్పడుతూ కన్న తల్లితండ్రులకు అనేకమంది ఇబ్బందులు చేసిన పరిస్థితిలు చూస్తున్నాం కావున కళారుపాలు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. ఇలాంటి వారికీ ప్రభుత్వం ప్రొచ్చాహించచడం లేదు. అసలైన కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి.

వారు ప్రమాద వైశేత్ చనిపోయిన వారికీ 10 లక్షలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలి. 50 సంవత్సరాలు నిండిన వారికీ నెలకు రూ. 5000 పింఛన్ ఇవ్వాలి. వారికీ ప్రభుత్వం మరియు ప్రైవేట్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందించాలి. వారిని ఎవరైన కులం పేరుతొ దూసించినట్లు ఐతే వారికీ ప్రత్యేకంగా రక్షణ చట్టం తేవాలి. వారు ఏ ఊరికి పోయిన ఉచితంగా కంట్రోల్ బియ్యం ఒక్కరికి 10 కిలోల పంపిణీ చేయాలి. వారి వారి తరఫున గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షుడు సాదం రమేష్ డిమాండ్ చేశారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గించండి

**ఆటో డ్రైవర్లపై తీవ్ర ప్రభావం**

**జనగామ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటో డ్రైవర్లపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, తక్షణమే తగ్గించాలని కోరుతూ జనగామ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ



అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా నిత్యం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచుతుందని, దేశంలో రాష్ట్రంలో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి ఉందని, తద్వారా సామాన్య గ్రామీణ ప్రయాణికుల ప్రజలపై ధరల ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు.ఆటో డ్రైవర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే లైసెన్స్ బ్యాడ్జినంబర్ లేకున్నా 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, ఆటోల పై ఆధారపడ్డ వికలాంగులకు లైసెన్స్ ఆంక్షలు ఎత్తివేయాలని, ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రమాదం జరిగితే మరణిస్తే 5 లక్షల రూపాయలు వారి అంగవైకల్యం 3 లక్షల రూపాయలు స్వల్ప అంగవైకల్యం 2లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియాఇవ్వాలని, ఆటో డ్రైవర్లు ప్రమాదవశాత్తు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ఒకరికి కాంట్రాక్టు లేదా అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈకాదర్య క్రమంలొ మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల్ల సత్యనారాయణరెడ్డి, సీఐటియు నాయకులు రాపర్తి రాజు, బొట్ల శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు బండి బీరయ్య, బాల్దె శ్రీశైలం, ఉస్మాన్, బూడిద ప్రశాంత్, అద్దూరి శ్రీనివాస్, నామాల ఉపేందర్, మచ్చ శ్రీనివాస్ సయ్యద్, ఫయాజ్ కుమార్, బాలస్వామి, నోముల శ్రీను, జనగామ మండలం లింగాల గణపురం మండలంలోని గ్రామాల ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# అవమానాలకు గురైన దళితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

**మెట్ పెల్లి ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** సభ్య సమాజం తలదించుకునేలా దళితులు వడ్డిస్తే తినమని ఒక్కరు, తిన్న ఇస్తారులు ఎత్తకపోతే దాడికి దిగుతామని మరొకరు ఇలా హనుమాన్ జయంతి సందర్భంగా మల్లాపూర్ మండలం నడుకుడ గ్రామంలో, మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని అరపేటలో దళితలపై అదేవిధంగా అరపేటలో అనవాయితి ప్రకారం వూళ్ళో శివరాత్రి, హనుమాన్ పండగలు వస్తే అందరూ తిన్న ఇస్తారులు దళితులు ఎత్తలని విడిసి పెద్దలు ఊకుం జారిచేయడం మేము ఎత్తం అన్న పాపానికి మాట్లాడుదామని పిలిచి నలుగురు మాదిగలపై దాడి చేయడం దుర్మార్గపు చర్యగా పేట భాస్కర్ ఖండించారు. దాడికి



జరిగిన అవమానకర సంఘటనలను నిరసిస్తూ బాధితులకు మద్దతుగా రెండు గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలకు మనోధైర్యం చెప్పడమే కాకుండా వారికి న్యాయం జరిగేంత వరకు అండగా వుంటామని ప్రజాసంఘాల జేఏసీ, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ స్పష్టం చేసారు. ఆదివారం రాత్రి నడుకుడ గ్రామ దళితులతో జరిగిన సంఘీభావ సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ దళిత యువతలో అంబేద్కర్ ఆలోచన విధానాలు పెరగడం సహించలేని మనువాద మూరు?లు అదును చూసుకొని అవమాన పరుస్తున్నారని దానికి నిదర్శనమే రెండు గ్రామాల్లో జరిగిన సంఘటనలని హనుమాన్ జయంతిలో దళిత స్వాములు అన్నదానం చేస్తే తినమని అవమానపర్చడం దిగిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు పెట్టాలని పలు దళిత సంఘాల నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. మానవత్వం లేకుండా మనిషిని మనిషిగా గుర్తించలేని కుల మూడత్వంలో మూర?త్వంతో వ్యవరిస్తున్న అగ్రవర్ణ అధిపత్య కులాలు ఇకనైనా మారకపోతే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్, నాయకులు గజ్జెల రాజు, బడే బాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్, జెడ్పి చైర్ పర్సన్స్

**జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** ఆజాధికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ పద్మ నాయక కళ్యాణ మంటపంలో హెల్త్ మేళా కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ ,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. జెడ్పీచైర్ పర్సన్ మాట్లాడుతూ.... తెలంగాన రాష్ట్రంలో వైద్య సేవల పరంగా దేశం లో నంబర్ వన్ స్థానంలో ఉన్నామని, ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కవిత, సంజయ్ సహకారంతో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆరోగ్య మేళా ను ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని, ఆధార్ కార్డు ఉపయోగించి ప్రతి ఒక్కరి



ఆరోగ్య వివరాలను నమోదు చేసి హెల్త్ ప్రోఫైల్ తయారు చేయడం ద్వారా అందరి ఆరోగ్య వివరాలు అందుబాటులో ఉంటాయని, ప్రభుత్వం వైద్య పరంగా కార్యక్రమాలకు ఇది దోహదపడుతుందని అన్నారు. వైద్యులు సమయ పాలన పాటించాలని అప్పుడే రోగులు వైద్యులను సంప్రదిస్తారని, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రజలు ఇంకా ఆయుర్వేదం, హోమియో, ఇమామి, అలోపతి ఇలా అనేక వైద్య సేవలు ఉపయోగించు కోవాలని, ప్రజల్లో ప్రభుత్వ వైద్య పరంగా ఇంకా చైతన్యం, నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఇంకా నాటు వైద్యం వైపు వెళ్తున్నారని వాటిని తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్యాధికారి శ్రీధర్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి జైపాల్ రెడ్డి, శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఒబిసి సెల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జనగామ జిల్లా ఒబిసి సెల్ చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్. పాల్గొన్న జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యాసిన్.


## వేసవిలో వచ్చే ఆర్ఎన్ఏ వైరస్ ఇది

**గత ఏడాది గాంధీ మెడికల్ కాలేజీ ల్యాబ్‌లో పరీక్షలు**

**జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షల్లో నోరో వైరస్ గుర్తింపు**

**గాంధీ మైక్రోబయాలజీ హెచ్వోడీ ప్రొ. ఎస్. రాజేశ్వర్రావు**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** వేసవి కాలంలో 5 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్న పిల్లల్లో నోరో వైరస్ ను గాంధీ మెడికల్కాలేజీ మైక్రోబయాలజీ ల్యాబ్ లో చేసిన పరీక్షల్లో గుర్తించబడినది అని గాంధీ మైక్రోబయాలజీ హెచ్వోడీ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు తెలిపారు. ఆయన సోమవారం



మాట్లాడుతూ.... గత ఏడాది రెయిన్ బో ఆసుపత్రి వైద్యులు, ఎల్లా ఫౌండేషన్ నిపుణులు నోరో వైరస్పై పరిశోదన (స్టడీ) చేశారన్నారు. ఇందులో భాగంగా గాంధీ ఆసుపత్రి పీడియాట్రిక్ ఐసీయూ వార్డుల్లో డయేరియాతో బాదపడుతున్న చిన్నారుల మలం శాంపుల్స్ తో మైక్రోబయాలజీ ల్యాబ్ లో జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు చేయగా నోరో వైరస్ అని తేలింది. ఇది అంత ప్రమాదకరమైనది కాదు. ఇది అతిసారా వ్యాధి (డయేరియా) లాంటిది. వేసవికాలంలో పెద్దలకు కాకుండా ముఖ్యంగా ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉండే 5 ఏండ్ల లోపు చిన్నారుల్లో కలుషిత తాగునీరు, తిండి నాణ్యతలో లోపాలతో నోరో వైరస్ సోకుతుంది. నార్మల్ గా సెలైన్ ఎక్కించడం, లాంటి చికిత్సలతో 3 రోజుల అనంతరం పిల్లలు కోలుకుంటారు.

దీని లక్షణాలు: లూజ్ మోషన్స్, బాడీ పెయిన్స్, డీహైడ్రేషన్, వాంతులు...

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

సికింద్రాబాద్ ఏప్రిల్ 18 (ప్రజామంటలు): శక్తి ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బన్సీలాల్‌పేటలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథులు యూనియన్ అధ్యక్షులు ఎల్లకొండ శ్రీనివాస్ ముదిరాజ్,




టిఆర్ఎస్ నాయకులుజ్ఞాని సోమవారం ప్రారంభించారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాల్లో భాగంగానే ఈ సారి కూడా ఎంతో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు రామ్మోహన్, టి. శ్రీనివాస్, విజయ్ కుమార్, నరహర, మధు. స్థానిక వ్యాపారవేత్తలు సాయి కృష్ణ, సాయి బాబా, రిషికేశ్ తదితరులు పాల్గొన్నారు.. వక్తలు మాట్లాడుతూ.... పేద వాడి బాధ పేదవానికి తెలుసు అనే విధంగా తమకు ఎన్నో బాధలు ఉన్నప్పటికీ సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. యువ శక్తి ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతారని అందులో భాగంగానే ఇఫ్తార్ విందు, దుర్గా మాత ఉత్సవాలు చలివేంద్రం, ఆటో డ్రైవర్లు చనిపోతే వారికి తగినంత ఆర్థిక సహాయం చేస్తారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ లను గుర్తించి ఇల్లు లేనివారికి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, పేద ఆటోడ్రైవర్లకు కొత్త ఆటోలు ఉచితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఆటోలకు హెల్త్ కార్డులు కూడా మంజూరు చేయాలని తెలిపారు. ఈ విషయాలను స్థానిక మంత్రి శ్రీనివాస్ యాదవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లకు కూడా తెలియజేయనున్నట్లు తెలిపారు.

## పోషన్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

**- సిడిపిఓ వీరలక్ష్మి**

**జగిత్యాల ఏప్రిల్ 18 (ప్రజామంటలు):** పోషణ్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడి టీచర్లు తమ నైపుణ్యాన్ని అభివృద్ధి




పరచుకోవాలని జగిత్యాల ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు. పోషన్ అభియాన్ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం తాటి పెల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్లకు నర్సింగపూర్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ.... మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ టీచర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని లబ్దిదారులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. తల్లి, బిడ్డల ఆహారం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు, పిల్లల్లో రక్తహీనత తగ్గించడం కోసం వారు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్ లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఫైట్ సీన్ కోసం పదికోట్లతో సెట్టింగ్ శంకర్ సినిమా పై టావీడ్‌లో చర్చ



డైరెక్టర్ శంకర్ సినిమాలు అంటే ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇండియన్ సినిమాలను హాలీవుడ్ రేంజ్‌లో నిలబెట్టిన ఘనత ఆయనది. ఆయన సినిమాలో వావ్ అనిపించే ఎన్నో వింతలు కనిపిస్తాయి. అత్యాధునిక విజువల్ వండర్స్‌తో సినిమాలను తెరకెక్కించే ఇండియన్ ఏకైక డైరెక్టర్ ఆయన. అందుకే శంకర్ సినిమా అనగానే ఆయన ఏలాంటి వండర్ క్రియేట్ చేయబోతున్నారా? అని ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురు చూస్తారు. అంతలా గుర్తింపు పొందిన ఆయన.. సినిమాలను తెరకెక్కించే విషయంలో ఏమాత్రం కాంప్రమైజ్ కారు. ప్రస్తుతం ఆయన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో ఓ పాన్ ఇండియా మూవీ రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్‌సి 15 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే సెట్స్‌పైకి వచ్చిన ఈ సినిమా కొంతభాగం షూటింగ్‌ను జరుపుకోగా అందులో ఓ భారీ ఫైట్ సీన్, ఓ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఒక్క ఫైట్ సీన్ కోసం శంకర్ రూ. 10 కోట్లు ఖర్చు చేయించారట. అంతేకాదు పాటకు కూడా రూ. 10కోట్లు ఖర్చు చేశారని సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం ఓ పాట, ఫైట్ సీన్‌కే శంకర్ రూ.20 కోట్లు ఖర్చు చేస్తే ఇక సినిమా అయిపోయేసరికి ఎంత ఖర్చు పెట్టిస్తారో అని చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీ ప్రారంభోత్సవం సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌కు కూడా శంకర్ భారీగా ఖర్చు పెట్టించినట్లు అప్పట్లో వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. హీరో రామ్ చరణ్, హీరోయిన్ కియారా అద్వాని, మిగతా నటీనటులుచ, నిర్మాత దిల్ రాజు, శంకర్‌లు సూటు ధరించి ఆఫీసర్స్ లుక్‌లో ఉన్న ఆ పోస్టర్‌కు దాదాపు కోటీన్నరకు పైగా ఖర్చయినట్లు సమాచారం. కాగా ప్రస్తుతం రామ్ చరణ్ ఆర్‌ఆర్‌ఆర్ మూవీ విజయాన్ని ఆస్వాదిస్తున్నాడు.

## పలుచిత్రాలతో బిజీగా కీర్తి సురేశ్



బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉంది కీర్తి సురేష్ .లేడీ ఓరియెంటెడ్ మూవీస్‌తో పాటు చిన్న, పెద్ద స్టార్ అని తేడా లేకుండా వరుస సినిమాలను లైన్ లో పెడుతోంది. ప్రస్తుతం మహేష్‌కి జంటగా 'సర్కారు వారి పాట', నానితో 'దసరా' చిత్రాల్లో నటిస్తోంది కీర్తి. అలాగే 'భోళాశంకర్' మూవీలో చిరంజీవికి చె÷–లలెలిగా కనిపించబోతోంది. వీటితో పాటు పలు తమిళ, మలయాళ సినిమాలు కూడా కీర్తి లిస్టులో ఉన్నాయి. తాజాగా మరో మూవీకి సైన్ చేసినట్టు తెలుస్తోంది. శర్వానంద్‌కి జంటగా నటించేందుకు రెడీ అవుతోందట కీర్తి. ఈ సినిమాకి కృష్ణ చైతన్య దర్శకుడు. ఇందులో హీరోయిన్ మిడిల్ ఏజ్ మదర్ పాత్రలో కనిపించాల్సి ఉంటుందట. దీనికోసం ముందుగా కృతీశెట్టిని సంప్రదించగా ఆమె నో చెప్పిందట. అయితే ఇదే స్టోరీ కీర్తికి వినిపిస్తే కథతో పాటు క్యారెక్టర్ ఇంపా÷–టgె÷న్స్ నచ్చి వెంటనే ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ఇక తల్లి పాత్రలో నటించడం కీర్తికి ఇదేమీ కొత్త కాదు. గతంలో 'పెంగ్విన్' చిత్రంలోనూ ఈ తరహా పాత్ర పోషించింది. సాధారణంగా ఫామ్ లో ఉన్న హీరోయిన్లు చెల్లి, తల్లి పాత్రల్లో చేసేందుకు అంగీకరించరు. కానీ డిఫరెంట్ స్జబెక్టుల్లో నటిస్తేనే యాక్టర్‌గా ప్రూవ్ చేసుకోవచ్చని ఫీలవుతోందట కీర్తి!

## పాన్ ఇండియా సినిమా బీస్ట్

ఇలయ దళపతి విజయ్ నటించిన 'బీస్ట్' సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాను తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. విజయ్ కి తెలుగులో మార్కెట్ అంతంత మాత్రమే. తమిళ స్టార్ హీరోలు రజనీకాంత్, కమల్, సూర్య, కార్తీ, విశాల్ తెలుగునాట కూడా తమకంటూ మార్కెట్ ను క్రియేట్ చేసుకోగలిగినా విజయ్ మాత్రం ఈ వైపు దృష్టి పెట్టలేదు. ఇటీవల కాలంలో విజయ్ సినిమాలు తెలుగునాట కూడా ఏకకాలంలో విడుదల అవుతున్నాయి. అందుకు మాస్టర్ ఓ ఉదాహరణ. అందులో విజయ్ సేతుపతి ఉండటం కూడా ప్లస్ అయింది. నిజానికి విజయ్ కి మురుగదాస్ 'తుపాకి'తో తెలుగులో కూడా గుర్తింపు వచ్చింది. కానీ దానిని క్యాష్ చేసుకోవటంలో విజయ్ విఫలం అయ్యాడు. తన సినిమాలు తెలుగునాట విడుదల అవుతున్నా ప్రచారంపై ఏమాత్రం దృష్టి పెట్టలేదనే చెప్పాలి. ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో సినిమాలు రిలీజ్ అవుతుంటే స్టార్స్ తమ మాతృభాషలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ ముమ్మరంగా పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. అందుకు ఇటీవల విడుదలైన 'ఆర్‌ఆర్‌ఆర్' ఓ ఉదాహరణ. ఈ నేపథ్యంలో ఎక్కడా ప్రచారం చేయను అని భీష్మించుకుంటే అది హీరోగా తనకే నష్టం. అదీ కాక విజయ్ కి పోటీగా ఈ సారి యశ్ 'కెజిఎఫ్2' కూడా వస్తోంది. ఒక్క రోజు గ్యాప్ లో వస్తున్న ఈ సినిమా గురించి ఇప్పటికే యశ్ ఉత్తరాదిని చుట్టుముట్టి వస్తున్నాడు. తన తొలి భాగం కోసం కూడా యశ్ ముమ్మర ప్రచారం చేశాడు. అది విజయ్ కి ఎంతో ఇబ్బందిని కలిగించే అంశం. ఇప్పటి వరకూ విజయ్ ఎక్కడా ప్రచారం నిర్వహించలేదు. పాన్ ఇండియా మార్కెట్ కావాలంటే అడుగు బయట పెట్టాల్సిందే. మరి విజయ్ అందుకు సై అంటాడా!? రిలీజ్ కి దగ్గర పడుతున్న నేపథ్యంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో చూడాలి.




## బ్రహ్మాజీ తనయుడు రావ్ హీరోగా కొత్తచిత్రం

ప్రముఖ నటుడు బ్రహ్మాజీ తనయుడు సంజయ్ రావ్ హీరోగా, కొత్త దర్శకుడు మణింద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం గుట్టుచప్పుడు. డాన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై లివింగ్ స్టన్ నిర్మిస్తున్నాడు. ఉగాది సందర్భంగా పోస్టర్, మోషన్ పోస్టర్‌లను హీరో అడవి శేష్ చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో అడివి శేషు మాట్లాడుతూ మోషన్ పోస్టర్ కూడా ఇంత హైప్ తెప్పించే విధంగా క్రియేట్ చేయవచ్చు అని తాను ఎక్స్పెక్ట్ చేయలేదన్నాడు. డైరెక్టర్ గారికి ఇది నిజంగా ఫస్ట్ మూవీనా అని చాలా డౌట్‌గా ఉందన్నాడు. ఆయనలో చాలా సీనియారిటీ ఉందా అనిపించేలా టాలెంట్ కనిపిస్తుందని మెచ్చుకున్నాడు. మ్యూజిక్, ఎఫెక్ట్స్‌కు గూస్ బంప్స్ వస్తున్నాయని, మూవీకి మంచి రిజల్ట్ రావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. డైరెక్టర్ మణింద్రన్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తు, 'ముందుగా మా మూవీ సెకండ్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసినందుకు హీరో అడవి శేష్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే ప్రొడక్షన్ పరంగా నాకు అండగా ఉన్న ప్రొడ్యూసర్ లివింగ్ స్టన్ గారికి నేను రుణపడి ఉంటాను' అని అన్నారు. హీరో సంజయ్ రావ్ ముందుగా అడవి శేష్‌కు థ్యాంక్ యు చెబుతూ 'అన్న మీ మేజర్ మూవీ హిట్ కావాలని కోరుకుంటున్నాను, గుట్టు చప్పుడు సినిమాకి సంబంధించి ఇది జస్ట్ శాంపిల్ మాత్రమే. ఇంకా ముందు ముందు చాలా సస్పెన్స్ లు ఉన్నాయి, డైరెక్టర్ మేకింగ్ ఏంటో మీరు స్క్రీన్ పై చూస్తారు' అని ముగించారు. కెమెరామెన్ రాము హీరో సంజయ్ రావ్ గారి గురించి చెప్తూ సేమ్ బ్రహ్మాజీ గారిలా సెట్ లో చాలా డిసిప్లిన్ గా ఉంటారని మెచ్చుకున్నాడు.

## ఆర్‌ఆర్‌ఆర్ వసూళ్లపై గోయల్ వ్యాఖ్యలు

ఆర్‌ఆర్‌ఆర్ సినిమా విడుదలై ఇప్పటికి పదిరోజులు అవుతున్నా.. చిత్రం వసూళ్ళు ఇంకా నిలకడగా ఉండడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దేశ వ్యాప్తంగా బహుభాషల్లో విడుదలైన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగానూ సత్తా చాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికి రూ. 1000 కోట్లు వసూళ్ళు రాబట్టిన ఈ సినిమా బాలీవుడ్‌లో స్టైయి సినిమాల్ని తొక్కుకుంటూ.. రూ. 200 కోట్లు వసూళ్ళ దిశగా దూసుకుపోతోంది. అలాగే మిగిలిన భాషల్లోనూ ఈ సినిమా సత్తా చాటుకుంటోంది. ఈ సినిమాపై దేశ వ్యాప్తంగా ఎందరో సినీ ప్రముఖులు పొగడ్తల వర్షం కురిపించారు. అయితే ఈ సినిమాను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయుష్ గోయల్



ఆకాశానికెత్తేయడం హాట్ టాపిక్ అయింది. పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 'ఆర్.ఆర్.ఆర్' దేశంలోనే అతి పెద్ద సినిమా. ఇప్పటి వరకూ రూ. 1000 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఇంకా భారీ వసూళ్ళు దక్కించుకుంటుంది. 'ఆర్.ఆర్.ఆర్' సినిమాలాగానే.. భారత ఆర్థిక వ్యవస్థ కూడా మోడీ నాయకత్వంలో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది' అంటూ సినిమాపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గోయల్ వ్యాఖ్యలకు 'ఆర్.ఆర్.ఆర్' టీమ్ ధన్యవాదాలు తెలియచేసింది. దేశ అభివృద్ధిలో భాగమైనందుకు సంతోషిస్తున్నామని కూడా ట్వీట్ చేసింది.

## స్పోర్ట్స్ డ్రామాగా పెద్ది సినిమా

**ఎన్టీఆర్ సిగ్నల్ కోసం బుచ్చిబాబు వెయిటింగ్**

మూడేళ్ళ పాటు 'ఆర్.ఆర్.ఆర్' సినిమాకే అంకితమైపోయిన యంగ్ టైగర్ యన్టీఆర్.. ఇప్పుడు రిలాక్స్ అయ్యాడు. త్వరలోనే కొరటాల శివ దర్శకత్వంలో తన 30వ చిత్రాన్ని మొదలు పెట్టబోతున్నాడు. మరో పక్క 'ఉప్పెన' బుచ్చిబాబు ఓ స్పోర్ట్ డ్రామా స్క్రిప్ట్ రాసుకొని యన్టీఆర్ తోనే సినిమా తీయాలని పట్టుదలగా ఉన్నాడు. దీనికి 'పెద్ది' అనే ఆసక్తికరమైన టైటిల్ కూడా ఫిక్స్ చేశాడు. ఉప్పెన తర్వాత ఎన్ని ఆఫర్స్ వచ్చినా.. వాటన్నిటినీ పక్కన పెట్టి తన తదుపరి చిత్రాన్ని యన్టీఆర్ తోనే తీయాలని ఫిక్సయిపోయాడు. 1980లో జరిగిన కథగా పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉంటుంది. యన్టీఆర్‌కి ఈ కథ అంటే చాలా ఇష్టమట. తాను ఈ సినిమా చేయాలని ఉత్సాహంగా ఉన్నాడు. అయితే ఈ కథ దగ్గర ఓ రిస్క్ ఫ్యాక్టర్ ఉన్నట్టు ఫిల్మ్ నగర్ సమాచారం. కథ డిమాండ్ ను బట్టి.. కొన్ని సీన్స్ లో కథానాయకుడు దివ్యాంగుడిగా కనిపించాలి. యన్టీఆర్ ఇమేజ్ కు



అది సూటవుతుందా లేదా అని అందరిలోనూ సందేహం నెలకొంది. ఇప్పుడు అదే డౌట్ యన్టీఆర్ కూ వచ్చిందని తెలుస్తోంది. కథలో ఆ భాగం చాలా కీలకం. దాన్ని పక్కన పెట్టడానికి లేదు. ఆ సీన్స్ చేస్తే తన ఫ్యాన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారనే డౌట్ యన్టీఆర్ ను పట్టి పీడిస్తోందని ఇన్ సైడ్ వర్గాల వారి సమాచారం.

## గని చిత్రానికి తగ్గనున్న టిక్కెట్లు

నిన్న మొన్నటి వరకూ తెలుగు చిత్ర పరిశ్రమ తగ్గించిన టికెట్ రేట్స్ తోనూ, ఐదవ షో ప్రదర్శన పట్ల ఆంక్షలతోనూ సంక్షోభంలో ఉండేది. అయితే 'ఆర్.ఆర్.ఆర్' చిత్రానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ టికెట్ ధర పెంచడంతో సినీ వర్గాల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. టికెట్ రేట్స్ పెరగడం వల్లనే 'ఆర్.ఆర్.ఆర్' మూవీ రికార్డు కలెక్షన్స్ కొల్లగొడుతూ ఇప్పటికీ ఇంకా దూసుకుపోతోంది. అయితే 'ఆర్.ఆర్.ఆర్' చిత్రం ప్రభావం తగ్గుముఖం పట్టిన తర్వాత.. చిన్న సినిమాలు విడుదలయ్యేందుకు రెడీ గా ఉన్నాయి. అయితే ఆ సినిమాలకి మల్టీప్లెక్స్ ఆడియన్స్‌తో పాటు సింగిల్ స్క్రీన్స్ లో సినిమాలు చేసే ప్రేక్షకులు కూడా కనెక్ట్ అవ్వాలి. చిన్న సినిమాలకు కూడా టికెట్ రేట్ అత్యధికంగా ఉంటే... సింగిల్ స్క్రీన్ లో వీక్షించే ప్రేక్షకులకి అది కష్టంగా మారుతుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 8న విడుదల కాబోతున్న వరుణ్ తేజ్ 'గని' చిత్రానికి తెలంగాణ ప్రభుత్వం టికెట్ రేట్స్ తగ్గించబోతోంది.






## ఆచార్య ట్రైలర్‌పై అభిమానుల ఆసక్తి

'ఆర్‌ఆర్‌ఆర్' హడావుడి తర్వాత.. తెలుగు ప్రేక్షకుల చూపులన్నీ 'ఆచార్య' వైపు మళ్లాయి. చిరంజీవి, రామ్ చరణ్ హీరోలుగా కొరటాల శివ రూపొందిస్తున్న ఈ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 29న విడుదల కాబోతోంది. ఈ సినిమాను చరణ్‌తో కలిసి నిరంజన్ రెడ్డి నిర్మించారు. చిరంజీవికి జంటగా కాజల్, చరణ్‌కి జంటగా పూజాహెగ్డే నటించారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో ప్రమోషన్‌పై ఫోకస్ పెట్టింది 'ఆచార్య' టీమ్. అతి త్వరలో ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నాం 'మాస్ ఫీస్ట్‌కి రెడీగా ఉండండి' అంటూ ఉగాది విషెస్ చెప్పారు. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత చరణ్ నటిస్తున్న చిత్రం కావడంతో ఇతర భాషల్లోనూ డబ్ చేయబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. అలాంటి ఆలోచనలేమీ లేవని, తెలుగులో మాత్రమే రిలీజ్ చేస్తున్నామని నిర్మాతలు క్లారిటీ ఇచ్చారు. అయితే సాధ్యమైనంత ఎక్కువ థియేటర్స్‌లో రిలీజ్ చేసేందుకు లాన్ చేస్తున్నారు. ఓవర్సిస్‌లోనూ రికార్డు స్థాయి స్క్రీన్స్‌లో విడుదల కానుంది. దేవాదాయ శాఖ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీలో కథను మలుపుతిప్పే కీలకపాత్రలో అనసూయ కనిపించనుందట. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com